సంపుటం 11 సంచిక 348 100986 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

30—12—1958 హైదరాబాద్ మంగళవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు నయాపైసలు

జనవరి 10 న రాష్ట్ర సాహిత్య అకాడమీ ప్రథమ వార్షికోత్సవం

హైదరాబాద్, డిసెం 29

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రథమ వార్షికోత్సవం జనవరి 10 వ తేదీన భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షతన జరుగుతుంది. ఉత్తమ గ్రంథాలకు అకాడమీ బహుమతుల్ని డా॥ రాధాకృష్ణన్ అందజేస్తారు. ఈ సందర్భంగా జనవరి 12న కవిసమ్మేళనం కేంద్ర రెవిన్యూ పౌర వ్యయాల మంత్రి, అకాడమీ అధ్యక్షుడునగు శ్రీ బెజవాడగోపాల రెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. అకాడమీ కార్యవర్గ సమావేశము, సర్వ సభ్య సమావేశము కూడా జనవరి 12 ననే జరుగుతాయి.

ప్లాట్ల గొప్ప వేలం

హైదరాబాద్ నుండి ముషీరాబాద్‌కుపోవు మెయిన్ రోడ్డుపై చిక్కడపల్లివద్ద గల ప్లాట్లను 1959 జనవరి 4 వ తేదీ ఆదివారము ఉ॥ 10-0 గం॥ వేలం జరుపబడును.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషనుచే అనుమతి పొందిన రెండు ప్లాట్లు 360 చ. గ. మరియు 505 చ. గజముల విస్తీర్ణము గలిగి వ్యాపార కేంద్రమున ఎలక్ట్రిసిటి, నల్లా, డ్రైనేజ్ సౌకర్యములుగలిగి యున్నవి. పావులు ఇండ్ల నిర్మాణమునకు తగియున్నవి.

ఆర్. ఆర్. ఆక్షనీర్స్
గోషామహాల్ రోడ్, బేగంబజార్, హైదరాబాద్,

హెచ్. ఎం. సి. పట్ల ప్రభుత్వవిధానానికి, పంపినలేఖకు నిరసన

వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త పే స్కేళ్లు

అభిప్రాయ సేకరణకై వేజ్ బోర్డు ప్రతిపాదనల విడుదల

న్యూఢిల్లీ, డిసెం 29

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల నిర్ణయాన్ని గూర్చిన తమ తాత్కాలిక ప్రతిపాదనలపై అభిప్రాయాల నివ్వవలసిందని కోరుతూ వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల కమిటీ నేడు తమ ప్రతిపాదనలను విడుదల చేసింది.

అందు యీ క్రింది నిర్వచనాలు యివ్వబడినవి: మొత్తం ఆదాయం అంటే ఏడాదికి మొత్తం సర్క్యులేషన్ ఆదాయం [వార్తా సంస్థ విషయంలో చందాల ఆదాయం], ప్రకటనల ఆదాయం, జాబ్ వర్కు ఆదాయం, పాత కాగితాల అమ్మకం మున్నగు యితర ఆదాయాలన్నీ కలపగా వచ్చేది.

మెట్రో పాలిటన్ కేంద్రాలు అంటే బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాలు.

గ్రూపు అంటే ఒకే కేంద్రంనుండి ఒకే యాజమాన్యంవారు ప్రచురించే రెండు లేక అంతకంటె ఎక్కువ వార్తా పత్రికలు,

మల్టిపిల్ యూనిట్ అంటే ఒకే పత్రిక ఒకటికంటె ఎక్కువ కేంద్రాల నుండి ప్రచురించబడటం.

గొలుసు కట్టు పత్రికలు అంటే [illegible] ఎక్కువ పత్రికలు ఒ[illegible] ఒకటికంటె ఎక్కువ కేంద్రాల[illegible] ప్రచురించబడినవి.

వర్గీకరణం

వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాలను నిర్ణయించడంలో వార్తా పత్రికలు. వార్తా సంస్థలు వివిధ వర్గాలుగా విభజించ బడినవి. 1955,1956,1957 సంవత్సరాల మొత్తం ఆదాయం సరాసరి ఆధారంగా వార్తా పత్రికలు, వార్తా సంస్థలు వర్గీకరించబడుతాయి. అలాగాక సంవత్సర ప్రారంభ, అంత్యాల విషయమై ఆయా పత్రికలు, వార్తా సంస్థలు వేరు పద్ధతిని అవలంబిస్తే ఆ పద్ధతి ప్రకారమే సరాసరి నిర్ణయించబడుతుంది.

1955 తరువాత స్థాపించబడి ఒకటి లేక రెండేళ్ళు నిండిన పత్రిక లేక వార్తా సంస్థకు ఆ రెండు సంవత్సరాల సరాసరి లేక ఒక సంవత్సరం ఆదాయంపై ఆధారపడి వర్గీకరణ జరుగుతుంది, ఏ పత్రిక లేక వార్తా సంస్థ ప్రథమ సంవత్సరం ఆఖరి వర్గంలో చేర్చబడుతుంది.

వార్తా పత్రికలు యీ క్రింది ఆరు వర్గాలుగా విభజించ బడును:

ఎ- రు. 50 లక్షలు లేక అంతకు పైబడిన మొత్తం ఆదాయం-

బి- రు. 25 లక్షలపైన రు. 50 లక్షలకు లోపు ఆదాయం-

సి- రు- 12 న్నర లక్షలకు పైన, రు- 25 లక్షలకు లోపు-

డి- రు- 5 లక్షలకు పైన 12న్నర లక్షలకులోపు-

ఇ- రు- 2 న్నర లక్షలకుపైన 5 లక్షలకు లోపు-

ఎఫ్- రు- 2 న్నర లక్షల లోపు ఆదాయం-

ఎఫ్—గ్రూపులోని ఏ పత్రిక అడ్వర్టయిజ్‌మెంటు (ప్రకటనల) ఆదాయం అయినా సర్క్యులేషన్ ఆదాయంలో సగానికి తక్కువగాఉంటే ఆ పత్రిక అది ఏవర్గానికి చెందుతుందో దాని క్రింది వర్గానికి చెందేదిగా పరిగణించాలి.

మల్టిపిల్ యూనిట్ల విషయమై అందలి పత్రికల్ని ప్రత్యేకంగా పరిశీలిస్తే అందు ఏ పత్రిక ఎక్కువ వర్గానికి చెందుతుందో మిగిలిన పత్రికలన్నీ ఆ వర్గానికి చెందినవిగానే పరిగణించబడాలి-

గ్రూపుపత్రికల విషయంలో అందున్న ప్రతి పత్రికనూ వర్గీకరించి అది మల్టిపిల్ యూనిట్‌లో భాగమైతే పై విధంగానే నిర్ణయించాలి. పైవర్గం యూనిట్‌పోను మిగిలినవి సి, డి, ఇ, లేక ఎఫ్. వర్గానికి చెందితే వాటిని అంతకు పై వర్గంలో చేర్చాలి-

పేరు మార్చినా ఒకే భాషలో ఒకే కేంద్రంనుండి దిన పత్రికలు ప్రచురించే ఆదివారం సంచికనుకూడ కలిపి ఆదాయాన్ని నిర్ణయించాలి-

వార పత్రికలను క్రింది నాలుగు వర్గాలుగా విభజించాలి:

1వ వర్గం: రు. 12న్నర లక్షలు అంతకు మించిన ఆదాయం వచ్చేవి.

2వ వర్గం: రు. 5 లక్షలకుపైన 12 న్నర లక్షలకులోపు,

3వ వర్గం. రు. 1లక్షకుపైన 5 లక్షలకు లోపు.

4వ వర్గం: రు, 1 లక్షకులోపు

ఒకదిన పత్రిక ప్రత్యేకసంచికగాలేక భారపు పత్రికగా ప్రచురించబడే వార పత్రిక ఆదాయాన్ని ఆ దిన పత్రికలో చేర్చి లెక్కించడం జరుగుతుంది.

ద్వివార, త్రైవార పత్రికలను కూడ వార పత్రికలవలెనే వర్గీకరించాలి. వారానికి ఎక్కువ గడువులో ప్రచురించబడే పత్రికల విషయమై సాధ్యం పరిగా లభించనందున వేతనాలు, స్కేల్సు విషయమై కమిటీ ఎట్టి సిఫార్సులనూ చేయడం లేదు-

వార్తా సంస్థలు

వార్తా సంస్థల్ని యీ క్రింది మూడు వర్గాలుగా విభజించాలి.

1వ వర్గం: రు 25 లక్షలు అంతకు పైబడిన ఆ[illegible]

2వ[illegible] పైన, రు- 25 లక్షలకు [illegible] ఆదాయం-

3వ వర్గం: రు- 10 లక్షలలోపు ఆదాయం-

భారతదేశంలో పనిచేస్తున్న విదేశీ వార్తాసంస్థ ఒకటవ వర్గానికి చెందినదిగా పరిగణించబడుతుంది-

1958 నుండి ప్రతి రెండు సంవత్సరాల సరాసరి ఆదాయం ప్రాతిపదికపై మళ్ళీ వర్గీకరణను చేయాలని యజమానులుగాని, ఉద్యోగులు కాని కోరవచ్చును-

ప్రాంతాల వర్గీకరణ

కరువుభత్యం చెల్లింపు విషయమై యీ క్రింది విధంగా ప్రాంతాలు వర్గీకరించబడినవి—

1వ ప్రాంతం: మెట్రో పాలిటన్ నగరాలు (బొంబాయి, మద్రాసు, కలకత్తా, ఢిల్లీ)

2వ ప్రాంతం: పైవిగాక 5 లక్షలకు పై బడిన జనాభాఉన్న నగరాలు:

3వ ప్రాంతం: ఇతర ప్రదేశాలు-

వార్తాపత్రికలలో ఉద్యోగుల వర్గీకరణ

వార్తాపత్రికల్లో ఉద్యోగులు క్రింది విధంగా వర్గీకరించబడినారు:

గ్రూప్ 1: ఎడిటర్, గ్రూప్ 2: అసిస్టెంట్ ఎడిటర్, లీడర్ రైటర్, న్యూస్ ఎడిటర్, స్పెషల్ కరెస్పాండెంట్, గ్రూప్ 2 (ఎ) ఎ.బి తరగతి పత్రికలకు మాత్రమే: చీఫ్ సబ్ ఎడిటర్, చీఫ్ రిపోర్టర్ సీనియర్ కరెస్పాండెంటు; గ్రూప్ 3: సబ్ ఎడిటర్, రిపోర్టర్, కరెస్పాండెంటు, ఇతర వర్కింగ్ జర్నలిస్టులంతా; గ్రూప్ 4: ప్రూఫ్ రీడర్.

ప్రథమ శ్రేణి వార్తాసంస్థ ఉద్యోగుల వర్గీకరణ

వార్తా సంస్థలలో ఉద్యోగులు క్రింది విధంగా వర్గీకరించబడినారు:

1 జనరల్ మేనేజర్ లేక ఎడిటర్-

1ఎ చీఫ్ న్యూస్ ఎడిటర్, మెట్రో పాలిటన్ నగరంలో న్యూస్ బ్యూరో ఇన్‌ఛార్జి-

2 న్యూస్ ఎడిటర్ (భారతీయ, విదేశీయ, వాణిజ్య వార్తలలో ఏవైనా), ప్రత్యేక విలేఖరి, రాష్ట్ర రాజధానిలో న్యూస్‌బ్యూరో ఇన్‌ఛార్జి-

2ఎ- సీనియర్ విలేఖరి, చీఫ్ విలేఖరి, చీఫ్ సబ్ ఎడిటర్-

3. విలేఖరి, సబ్ ఎడిటర్, యితర పత్రికా రచయితలు

బస్సురవాణా, విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్సు వంటివి స్వాధీనం చేయాలని అభ్యర్థన

గ్రాంటు మంజూరు చేయవలసిన ఆవశ్యకతను నచ్చచెప్పేందుకు రాయబారవర్గం ఏర్పాటు

కార్పొరేషన్ వారోత్సవ నిర్వహణ

హైదరాబాద్, డిసెం 29

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోరిన అదనపు గ్రాంటు రు. 925000 గాని 1959-60 లో ఇవ్వవలసివచ్చే రు. 1028500 సాధారణ గ్రాంటుగాని మంజూరు చేయబడదనీ కార్పొరేషన్ సూచించిన పనులు అంత ప్రధానమైనవి కావు గనుక వాటికోసంకూడా ఏమీ గ్రాంటు ఇవ్వబడదుగాని అవసరమైతే రు. 855000 ఋణం ఇవ్వడానికి అభ్యంతరంలేదనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్రాసిన లేఖపట్ల నేడు హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో తీవ్రనిరసన వెల్లడించబడింది.

ప్రభుత్వాన్ని భిక్ష అడగదల చడంలేదంటూ పలువురుకార్పొరేషన్ సమావేశంలో మాట్లాడారు. కార్పొరేషన్ అధీనంలో ఉండవలసి ఉన్నప్పటికి ప్రభుత్వ పర్యవేక్షణక్రింద ఉంటున్న వివిధ ఆదాయాంశాలను కార్పొరేషన్‌కు అప్పగించివేయాలని యీ సందర్భంగా కార్పొరేషన్ కోరింది.

అలా ఆఆదాయాంశాలన్నీ కార్పొరేషన్‌కు ప్రభుత్వం అప్పగిస్తే అదనపువన్నులూ వెయ్యనక్కర లేకుండా ప్రభుత్వాన్ని విచ్చమూ ఎత్తకుండా కార్పొరేషన్ అన్నిపనులనూ నిర్వహించుకోగలదని అభిప్రాయం వెల్లడించ బడింది.

మున్సిపల్ కార్పొరేషన్ వారు గ్రాంటునుకోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోగా ప్రభుత్వంపై అంశాలతో కూడిన జవాబువ్రాస్తూ ఆ లేఖను కార్పొరేషన్ సమావేశంలో ప్రతిపాదించి అభిప్రాయాలను, ఋణాన్ని అర్థించేట్లయితే ఆ విషయాన్నీ వెంటనే తెలుపాల్సిందిగా కమిషనర్‌కు తెలిపింది. ఆ ప్రకారం ప్రభుత్వం పంపినలేఖను స్థాయీసంఘ అధ్యక్షుడు శ్రీ బి. రాందేవ్ చదివి వినిపించారు. ప్రభుత్వం వద్దకు ఒక రాయబార వర్గాన్ని కొంపోవాలని కూడా ఆయన సూచించారు

మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ అధ్యక్షత వహించారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ మనోహర్ రాజ్ సక్సేనా రాయబారం వెళ్ళి లాభంలేదనీ తాను పక్షపాతిగా ఉన్న ప్రతినిధివర్గం ఒకటి ముఖ్యమంత్రిని కలియగా ఆర్థిక, స్థానిక స్వపరిపాలనా శాఖల మంత్రులను కలవాల్సిందిగా సలహాఇచ్చారనీ అలా వారిని కలిసేలోగానే ప్రభుత్వం యీలేఖ పంపిందనీ ఆదాయంకోసం పన్నులువేసుకోమనడంతప్ప వేరుండదనీ హైద్రాబాద్‌లో పన్నులు తక్కువ అన్న మాట నిజమే అయినా యిక్కడి పరిస్థితుల ప్రకారం ఇంకా పన్నులను ప్రజలు భరించలేరనీ కార్పొరేషన్ అధీనంలో లేని ఆదాయాంశాలను తమ స్వాధీనం చేయాలని కార్పొరేషన్ కోరాలని తెలియబరిచారు.

కాంగ్రెసు మున్సిపల్ పార్టీనాయకుడు రోషనలీ రాయబారం వెళ్ళినట్లయితే పరిస్థితిని వివరించి ప్రభుత్వం తననిర్ణయాన్ని పునరాలోచించుకొనేట్లు చేయగలమన్న విశ్వాస ముందన్నారు.

శ్రీ భక్తావర్ సింగ్ ప్రసంగిస్తూ నష్టంమీద నడిచేవన్నీ కార్పొరేషన్ అధీనంలో ఉంచి లాభావకాశాలున్నవన్నీ ప్రభుత్వం నిర్వహిస్తున్నదనీ అన్నిచోట్లా కార్పొరేషన్లు బస్సుల్ని నడుపుతుంటే ఇక్కడ ప్రభుత్వం నడుపుతున్నదనీ కాగా ఇలాంటి ఆదాయాంశాలను అన్నీ కార్పొరేషన్ వశం చెయ్యాలని కోరాలనీ పేర్కొన్నారు. విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్సు, నగర బస్సురవాణా మున్నగునవి కార్పొరేషన్ పరంచేయాలని శ్రీ డి. సత్యనారాయణశాస్త్రి అన్నారు.

మేయర్ నాయకత్వాన పదిమంది సభ్యులుగల రాయబారవర్గం ముఖ్యమంత్రిని, ఆర్థిక, స్థానిక స్వపరిపాలనా మంత్రులను కలిసి కార్పొరేషన్ దరఖాస్తులోని సారాంశాన్ని [illegible] యవలసిందని విన్నవించ బడింది.

కార్పొరేషన్ వారం

జనవరి 21 నుండి రెండవ వారం వరకు కార్పొరేషన్ వారోత్సవాలు జరుపాలని నేడు కార్పొరేషన్ నిర్ణయించి ఇందుకై రు 182000 వెచ్చించేందుకు తీర్మానించింది. ఇందుండి ప్రతి కార్పొరేటరు తన వార్డులో రెండేసి వేలరూపాయల ఖర్చుపెట్టవచ్చును ఈ సందర్భం నృత్య నాటక సంగీత, క్రీడాపోటీలు రాష్ట్రమంత్రులు కార్పొరేటర్లటీముల మధ్య క్రికెట్ పోటీ మున్నగునవి తలపెట్టబడ్డాయి.

మున్సిపల్ ఫైళ్లు-చిత్తుకాగితాలు

నగర మిలాయి కొట్లో ఒకచోట పాట్లాలకు కార్పొరేషన్ ఫైళ్ల కాగితాలు వాడబడినవన్న ఆంక్షల కమిషనర్ విచారణ సాగించి నేడు సమర్పించారు పబ్లిక్ వర్క్సు విభాగానికి ఇతర విభాగాలకు జరిగిన వ్యవహారం ఆ కాగితాలలో ఉందట అవి అంతప్రధానమైనవి కాకపోయినా క్లర్కుల అశ్రద్ధ నిర్లక్ష్యంలో పోగొట్టబడింది ఆ కాగితాలకు రెండుక్లర్కు రోషనలీ చాల కాలంగా సెంపులో ఉంటూ చివరకు చనిపోయినాడట. ఆతనితోలిసి పనిచేసే మరో క్లర్కు ఖాలిఖాన్‌ను సస్పెండు చేశారు.

మేయర్ అలవెన్సు

సిటింగ్ ఫీజు హెచ్చింపు

నేడు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ప్రయాణపు అలవెన్సును 150 నుండి రు. 250కి హెచ్చించింది. అలాగే డిప్యూటీ మేయరుకు రు. 150 ప్రయాణభత్యం ఒకటి ఇవ్వాలని తీర్మానించబడింది. కౌన్సిలర్ల సిటింగ్ ఫీజుకూడా హాలీ రు. 10 నుండి ఐ.జి రు. 10కి పెంచబడింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సక్సేనా వ్యతిరేకించారు చివరకు యునైటెడ్ సిటిజన్స్ కమిటీ వారు స్వతంత్రులు వ్యతిరేకంగా ఓటు చేశారు. మేయర్‌కు రు 150, డిప్యూటీ మేయర్‌కు రు. 100 అలవెన్సు ఇవ్వాలనీ, కౌన్సిలర్లకు సిటింగ్ ఫీజు బదులు నెలకు రు. 75 ఇవ్వాలనీ శ్రీ మగన్‌చంద్ వేది తెచ్చిన సవరణ వీగిపోయింది

...—

రోటరీ క్లబ్ సమావేశం

డిసెంబరు 31 వ తేదీ సాయింత్రం 7 గంటలకు ట్రిబ్లీ హోటల్‌లో జరిగినప్పుడు కొత్త నియమావళి ఆమోదించ బడుతుంది.

యూనివర్సిటీ విద్యార్థులకు, కార్మికులకు ప్రత్యేక రేడియో కార్యక్రమాలు

జనవరినుండి ప్రారంభం

హైదరాబాద్, డిసెం 29

1959 జనవరి నుండి హైద్రాబాద్ ఆకాశవాణి కేంద్రం వారు యూనివర్సిటీ విద్యార్థులనుద్దేశించి, పారిశ్రామిక కార్మికులనుద్దేశించి కొత్తగా కార్యక్రమాలు ప్రారంభిస్తున్నారు.

యూనివర్సిటీ విద్యార్థుల కార్యక్రమాలు తెలుగులో ప్రతిసోమవారం సాయంత్రం 7-30 లకు విజయవాడ నుండి హైద్రాబాద్ ఎ,బి లనుండి వినవచ్చు ఈ కార్యక్రమాలను జనవరి 5న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి.ఎస్.రెడ్డి సందేశంతో ప్రారంభమవుతాయి.

ఇక కార్మికుల నుద్దేశించిన కార్యక్రమాలు ఆదివారాలు ఇతర సెలవు దినాల్లోతప్ప ప్రతిరోజు మధ్యాహ్నం 1 గంటకు అరగంటసేపు ప్రసారమౌతాయి. వీటినికూడా విజయవాడ, హైద్రాబాదు ఎ, బి లనుండి వినవచ్చు ఈ కార్యక్రమాలను జనవరి 1న రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభిస్తారు.

.....

శ్రీమురార్జీదేశాయ్

ఆసుపత్రినుండి విడుదల:

పక్షం రోజులపాటు విశ్రాంతి

బొంబాయి, డిసెం 29

బొంబాయి ఆసుపత్రిలో డిసెంబర్ 16వ తేదీన అపరేషన్ చేయించుకొన్న కేంద్రఆర్థికమంత్రి శ్రీమురార్జీదేశాయ్ నేటిఉదయం 8-30గంటలకు డిస్‌ఛార్జి చేయబడినారు. ఆయన మెరిన్ డ్రైవ్‌లోని తనయింట విశ్రాంతిని గైకొంటున్నారు. సుమారు పక్షం రోజుల పాటు ఆయన విశ్రాంతిని గైకొనాలని డాక్టర్లు సలహా యిచ్చారు.

అఖిలభారత మరాఠీ నాట్య పరిషత్ 41 వ సమావేశం తిలక్ మెమోరియల్ హాలులో నేటి సాయింత్రం 5 గంటలకు ప్రారంభమవుతుంది.

ద్వితీయ తృతీయశ్రేణి, వార్తా సంస్థలకు

1. జనరల్ మేనేజర్ లేక ఎడిటర్.

2. అసిస్టెంటు ఎడిటర్, న్యూస్ ఎడిటర్.

3. సబ్ ఎడిటర్, విలేఖరి, యితర పత్రికా రచయితలు.

పార్టుటైం ఉద్యోగులు

జర్నలిజం ప్రధాన వృత్తిగా గల పార్టుటైం విలేఖరుల విషయమై వారిని పైనపేర్కొన్న ఏ వర్గంలో నయినా చేర్చాలనే నిర్బంధం లేదు.

వేతనాల స్కేల్సు

దినపత్రికలు, వార్తా సంస్థలు వర్గీకరణనుబట్టి యీ క్రింది బేసిక్ వేతనాలు ఆయా తరగతులకు ఉద్యోగులకు ప్రతిపాదించబడినవి.

దిన పత్రికలు:

ఎ తరగతి- గ్రూప్ 1: నిర్ణీతము కాదు, కాని కనీసం 2 వేలుండాలి. గ్రూప్ 2: 750 40-950-50-1250 [11ఏళ్ళు]; 2-ఏ: 600-50-1000 [8 ఏళ్ళు]; గ్రూప్ 3: 300-25-500- 30-650-40-850-50-900 [19 ఏళ్ళు]; గ్రూప్ 4: 150--7 1/2-180 10--250--15-325-25-350 [11ఏళ్ళు]

బి తరగతి- [1] నిర్ణీతము కాదు కాని కనీసం రు. 1500 ఉండాలి. [2] 600-25-650-40 850--50 1000 [10ఏళ్లు]; [2ఏ]500-40-700-50 800 [7 ఏళ్ళు]; [3] 200-25-400-30-700 18ఏళ్ళు) [4] 125-5-150-7 1/2-180--10 200-15-275-25 300 (17 ఏళ్ళు).

సి తరగతి: [1] 600-25-650-40-850-50-1000 [10 ఏళ్ళు]; [2] 400-20 -500 -25-650

[4 వ పేజీ చూడుము]

ఆత్మకూరులో కాంగ్రెసు విజయం

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు 29 ఓట్ల మెజార్టితో శ్రీ అనెం సంజీవరెడ్డి ఎన్నిక

హైదరాబాదు, డిసెం 29

నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో 29 ఓట్ల మెజార్టితో శ్రీ అనెం సంజీవరెడ్డి (కాంగ్రెసు) ఎన్నుకోబడినారు.

కేంద్ర రెవిన్యూ, పౌర వ్యయాల మంత్రిగా నియమించబడిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి రాజీనామాయివ్వడంవలన యీ ఉపఎన్నిక అవసరమైనది-

శ్రీసంజీవరెడ్డి [కాం] కు 22,880 ఓట్లు, ఆయనతో పోటీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి- సి- కొండయ్యకు 22, 851 ఓట్లు. స్వతంత్ర అభ్యర్థి అయిన డా॥ పుచ్చలపల్లి వెంకటరామచంద్రారెడ్డి [స్వ]కు 437 ఓట్లు వచ్చినవి—

అందు శ్రీ కొండయ్యను కమ్యూనిస్టులు, సోషలిస్టులు కూడ బలపరిచారు-డిపాజిట్‌ను కోల్పోయిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డి రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య సోదరుడు-

1955లో ఆంధ్ర శాసనసభకుజరిగిన ఎన్నికలలో శ్రీ జి-సి- కొండయ్య శ్రీ బెజవాడ గోపాలరెడ్డితో ఆత్మకూరునుండి పోటీచేసి ఓడిపోయారు. అప్పుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి 25,986 ఓట్లురాగా, శ్రీ కొండయ్యకు 19,989 ఓట్లు వచ్చినవి.

1957 లో జనరల్ ఎన్నికలు జరిగిన తరువాత రాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలలో ఇది ఆరవది. కాంగ్రెసు రెండుస్థానాల్నికోల్పోయి రెండుస్థానాలను నిలుపుకొన్నది. సోషలిస్టులు పోటీలేకుండానే ఒకస్థానాన్ని నిలుపుకొన్నారు. స్వతంత్రునికి చెందిన ఆరో సీటును కమ్యూనిస్టులు గెలుచుకున్నారు. కాంగ్రెసు కోల్పోయిన రెండుసీట్లు కమ్యూనిస్టులు బలపరచిన స్వతంత్రులకు పోయినవి.

మానవుల ప్రయత్నంతో వర్షాల రాక

పెకింగ్: డిసెం 29

కృత్రిమ వర్షాన్ని రప్పించడంలో చైనీస్ విజ్ఞానశాస్త్రవేత్తలు విజయం సాధించారు-ఈసంవత్సరం ఆగస్టు 8వ తేదీ మొదలుకొని సెప్టెంబరు 18 వ తేదీవరకు కిఆన్ ప్రాంతంలో22ప్రయోగాలు జరుపబడ్డాయి.అవి 70మొదలుకొని 80 శాతం వరకు విజయవంతమయ్యాయి— మానవులు సృష్టించిన యీవర్షాలు నగటున 120 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంపైనవడ్డాయి-అధికంగా కురిసినచోట 25 మిల్లీమీటర్లవరకు కురిసినవి-

ఇండియా-ఇరాక్‌లమధ్య వ్యాపార ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెం 29

ఇండియా, ఇరాక్‌లమధ్య ఒక వ్యాపార ఒప్పందంపై నేడు బగ్దాద్‌లో సంతకాలు చేయబడ్డాయి.

భారతరాయబారి ఐ.ఎస్. చోప్రా భారత ప్రభుత్వం తరపున సంతకము చేశారు.

ఈ ఒప్పందం ఇరు ప్రభుత్వాలచే అంగీకరింపబడిననాటినుండి ఒకసంవత్సరం పాటు అమలులో ఉంటుంది.

ఈ ఒప్పందం ప్రకారం ఇరాక్ ఖర్జూరం, ఇండియాటీపరస్పరంసప్లయి చేసుకోబడుతాయి. ఇరాక్ నుండి దిగుమతిచేసుకొనే వస్తువుల్లో ఖర్జూరం, కొమ్ములు, చర్మాలు ఉన్నాయి. ఇరాక్‌కు ఎగుమతిచేయబడే వస్తువులు నూలువస్త్రాలు, టీ, వైట్ ఇంజనీరింగు పరికరాలు, ప్లాస్టిక్ సామాన్లు ఫార్మస్యూటికల్స్, కెమికల్స్ మున్నగునవి.

విద్యావంతులకు ఆంగ్ల భాషా ప్రావీణ్యం అవసరం

మద్రాసు గవర్నర్ శ్రీ మెధీ వివరణ

మద్రాసు, డిసెం 29

అంతర్జాతీయ రాజకీయాలు, అంతర్జాతీయ సంస్కృతికి సంబంధించిన భాష కనుక విద్యావంతులందరూ ఇంగ్లీషు భాషలో ప్రావీణ్యం సంపాదించడం అవసరమని మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మెధీ యీవేళ మదరాసు విశ్వవిద్యాలయం సెనేటు హాలులో అఖిల భారత ఆంగ్లభాషోపాధ్యాయుల సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలిపారు.

ప్రస్తుత ప్రపంచ వాతావరణంలో ప్రతిదేశమూ మరో దేశంతో సంబంధం ఉన్నదనీ యీ ప్రపంచ దేశాధినేతలకి పరస్పరావగాహనకు అనువైనభాష ఇంగ్లీషు అనీ శ్రీ మెధీ అన్నారు. శాస్త్రీయ సాంకేతిక రంగములో ప్రధానమైన ఆంగ్లభాషను ప్రాంతీయభాషల అభివృద్ధికి ఆటంకం కాకుండా ఉన్నత స్థాయి విద్యలో అమలు పరచడానికిగల అవకాశాలు యీ సమావేశంలో చర్చించాలని ఆయన కోరారు.

దేశం అంతటినుండి 450 మంది డెలిగేట్లు యీ సమావేశానికి హాజరవుతున్నారు.

ఆంధ్ర నుండి కేరళకు బియ్యం సప్లయి

తాత్కాలిక ఏర్పాట్లు చేయిస్తామని కేంద్రం హామీ

న్యూఢిల్లీ, డిసెం 29

నేడిక్కడ జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో కేరళాహార పరిస్థితిపై చర్చలు జరిగాయి.

ఈ సమావేశానికి ప్రధానినెహ్రూ కేంద్రాహారమంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్, కేరళముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కేరళాహార మంత్రి శ్రీ కె సి జార్జి, ఆంధ్రాహారమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, కేంద్రాహార ఉపమంత్రి శ్రీ ఎ-ఎం. థామస్ హాజరయ్యారు.

దక్షిణాహారమండలం యేర్పాటు మూలంగా, ఆంధ్రనుండిబియ్యంతెచ్చుకోడానికి కొన్ని నిబంధనలుంచినందున కేరళలో ఆహారపరిస్థితి చాలతీవ్రంగా ఉన్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ వక్కాణించినట్లుతెలుస్తున్నది

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వాలునిర్వహించాలన్న పథకం అమలులోకి వచ్చేవరకూ కేరళకు అవసరమయ్యే బియ్యాన్ని సంపాదించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రతించి కొన్ని ఏర్పాట్లు చేస్తామని కేంద్రప్రభుత్వం తరపున కేరళ ప్రతినిధులకు తెలుపబడింది.

శ్రీ నంబూద్రిపాద్ యీ రాత్రే త్రివేంద్రానికి బయలుదేరారు. కేరళ ఆహారమంత్రి శ్రీ జార్జి మాత్రం ఢిల్లీలో ఉండిపోయారు. ఆయన రేపు కేంద్రాహార మంత్రితోను ఆంధ్రప్రదేశ్ ఆహారమంత్రితోను తాత్కాలిక ఏర్పాట్లవిషయమైచర్చించగలరు.

.....

కేరళ ఆహార పరిస్థితి

మద్రాసులో శ్రీ నంబూద్రిపాద్ వివరణ

మద్రాసు, డిసెంబరు 29

కేరళ ముఖ్యమంత్రి ఇ.ఎమ్ ఎస్ నంబూద్రిపాద్ ఢిల్లీవెళ్ళుతూ ఇక్కడ ఆగిన సందర్భంగా పత్రికా ప్రతినిధులకు కేరళలో ఆహార పరిస్థితి ఉపద్రవకరంగా లేదని ధరలు మాత్రం కొద్దిపెచ్చుగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం సరస ధాన్యపు దుకాణాల ద్వారా ప్రజలకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నందువల్ల ఇప్పుడు ధరలు కొద్దితగ్గు ముఖంలో పడినవని తాము ఢిల్లీలో భారత ప్రధాని నెహ్రూ మరియు కేంద్ర ఆహార మంత్రితో చర్చలు జరిపి ఆంధ్రనుండి కేరళకు బియ్యం సరఫరా గూర్చి కొన్ని ప్రత్యేక ఏర్పాట్ల రూపొందించుకొనగలమన్నారు-

ప్రెస్ పనివారికి అంత ఉపయోగం లేదు

పే కమిటీ సిఫార్సులపై శ్రీ వి. వీరాస్వామి విమర్శ

హైద్రాబాదు, డిసెంబర్ 29

ప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగులసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. వీరాస్వామి నేడొక ప్రకటనచేస్తూ ధరలు విపరీతంగా పెరిగిపోవడంవలన ఏర్పడిన ఆర్థికచిక్కులనుండి పేకమిటీ ఉద్యోగుల్ని రక్షించలేకపోయిందన్నారు.

కరువుభత్యం జీవన వ్యయ ప్రమాణము సూచికతో జతపరచబడక పోవడం దీనికి కారణమన్నారు. ఐదేండ్ల సర్వీసున్నవారికి రెండు ఇంక్రిమెంట్లు మాత్రమే యివ్వడం చాల తక్కువ అన్నారు. పే కమిటీ ఉభయనగరాలలోని పనివారికి నగరభత్యాన్ని ప్రత్యేకంగా మంజూరి చేస్తే సమంజసంగా ఉండేదన్నారు; మోనో అపరేటర్లందరూ ఒకేవిధమైనపని చేస్తున్నా వారికి పే కమిటీ ఐదురకాల స్కేల్సును సూచించినదనీ, కంపాజిటర్లను నాలుగురకాలుగా విభజించడం జరిగిందనీ పేర్కొన్నారు- కంపాజిటర్లకు 62-100, 50-85, 41-65, 30-45 జీతాలు నిర్ణయించబడినవి.

1959 నవంబరు నుండి అసెటికు ఆసిడ్ ఉత్పత్తి

హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కంపెనీ స్థాపించే ఫ్యాక్టరీలో

హైదరాబాద్, డిసెం 29

హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇక్కడ ప్రారంభించిన అసెటిక్ ఆసిడ్ ఫ్యాక్టరీ 1959నవంబరునుండి ఉత్పత్తిని ప్రారంభింపగలదు. 1959 జులై వరకు ఈ ఫ్యాక్టరీకి అవసరమైన యంత్రసామగ్రి విదేశాలనుండి రాగలదు. రోజుకు,ఆరుటన్నుల అసెటిక్ ఆసిడ్‌ను ఉత్పత్తిచేసే ఈఫ్యాక్టరీ స్థాపనకు రు.20 లక్షలు ఖర్చు అవుతున్నది.

.....

ఫ్రెంచినాణెం ఫ్రాంకు విలువ తగ్గింపు

మరికొన్ని వివరాలు

ప్యారిస్, డిసెం 29

ఫ్రెంచి ప్రభుత్వం తన నాణెం ఫ్రాంకును 17.55 శాతంమేరకు విలువ తగ్గిస్తూ ఒక ప్రకటనచేసింది; అలాగే 1959 బడ్జెటుకూడా ఆమోదించబడింది, డిసెంబరు 29 నుండి కొత్త ఫ్రాంకు విలువ అమల్లోకి వస్తుంది. మునుపటి డాలర్ మారకపురేటు420 ఫ్రాంకులు. ఇది 1944 నుండి ఫ్రెంచి ప్రభుత్వం 7వ సారి జరిపిన ఫ్రాంకు విలువ తగ్గింపు చర్య.

ఈ పైన స్టెర్లింగ్ రేటు 1382 39 ఫ్రాంకులుంటుంది. (ప్రస్తుత రేటు 1176 పౌండు స్టెర్లింగ్‌కు.)

వచ్చే యేడాదిలో క్రమంగా కొత్త ఫ్రెంచి నాణెం భారీఫ్రాంకు ప్రవేశపెట్టబడుతుందట. దీని విలువ ప్రస్తుత 100 ఫ్రాంకులుండవచ్చునంటున్నారు.

ఈ విషయాన్ని ఫ్రెంచి సమాచార మంత్రి ఎం. సౌస్టెలి ప్రకటించాడు. ఫ్రెంచి ఆర్థిక మంత్రి ఎం. పినే 600000 మిలియన్ ఫ్రాంకుల (500 మిలియన్ స్టెర్లింగ్)లోటు బడ్జెటును ప్రవేశపెట్టాడు.

శ్రీ చైతన్య రీసెర్చి ఇన్‌స్టిట్యూట్

డాక్టర్ రాధాకృష్ణన్ శంకుస్థాపన

కలకత్తా, డిసెం 29

శ్రీ చైతన్య రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ మరియు శ్రీ గౌడీయ మఠమునకు దక్షిణ కలకత్తా భారత ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ శంకుస్థాపనను చేశారు. ఇవి వైష్ణవ సాహిత్యమరియు తత్వంపై పరిశోధనలు సాగుటకు సౌకర్యాలు కల్పించ

[illegible]రు నెలలో [illegible] దేశపు విదేశ వ్యాపారం

కలకత్తా, డిసెం 29

1958 అక్టోబరు నెలలో ప్రభుత్వ పద్దులక్రింద, ప్రైవేటు వ్యాపారుల సద్దులక్రింద భారతదేశం సముద్రమార్గాన, భూమార్గాన, వాయుమార్గాన సాగించిన విదేశ వ్యాపారం తాలూకు తాత్కాలిక వివరాలను కలకత్తాలోని వాణిజ్య సమాచార, గణాంకశాఖ నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది

[illegible]లివి: వ్యాపారం ప్రాంతాలు, నేపాల్, టిబెట్, సిక్కిం, [illegible]న్‌లలోనూ భూమార్గాన జరిగిన వ్యాపారాన్ని మినహాయించుకుని.)

ఎగుమతులు – 55.76 కోట్ల రూపాయలు.

తిరిగి ఎగుమతులు – 84 లక్షల రూపాయలు

మొత్తం వ్యాపారం-118.09 కోట్ల రూపాయలు.

ఖజానా వ్యాపారం: కరెన్సీనోట్ల ఎగుమతులు (తిరిగి ఎగుమతులుకూడా కలుపుకొని)- 82 లక్షల రూ.లు బంగారం లేదు. నాణేలు (బంగారు నాణేలు మినహాయించుకొని)-రెచ్చుకోదగినన్ని లేవు. కరెన్సీనోట్ల దిగుమతులు 4 18 కోట్ల రూ.లు బంగారం 4 లక్షలరూపాయలు నాణెములు (బంగారు నాణేలు మినహాయించుకొని) 2 లక్షల రూ.లు

గజ్వేల్ తాలూకాలో ఖరీఫ్ పంటపన్ను

వసూలు నిలుపుదలకు రెవెన్యూ బోర్డు నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 29

గజ్వేలు తాలూకాలో ఖరీఫ్ పంటపై భూమిశిస్తు వసూలును ఆపు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూబోర్డు ఉత్తర్వులిచ్చినది. అధికవర్షాలవల్ల ఈ తాలూకాలో ఖరీఫ్‌పంటకు కలిగిన నష్టం కలిగినది కాంగ్రెస్ శాసన సభ్యుల ప్రతినిధివర్గం ఒకటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డిని, రెవెన్యూమంత్రి కళా వెంకటరావును కలిసి రైతుల ఇబ్బందుల తొలగించవలసినదిగా కోరెను.

విళంబి సం॥ మార్గశిర బు॥ దశమి
ఉ 8-55 మఖ రా 8-55
సా వ 4-4 మెం: 5-29 వరకు
(శాలివాహన శకము 9-10-1880)
1959 డిసెంబర్ 30 మంగళవారము

సృష్టి సంపద

"వృక్షము, నది, అడవి, సూర్యుడు, మున్నగు సృష్టిలోని పదార్థము లేవియు తమ సంపదను సృష్టితో పంచుకొనుటకు సంకోచింపవు. పిసిని గొట్టుతనము ప్రదర్శింపవు. ఇందువలననే వాటిని చూచినంతనే సంతోషముత్పన్నమగును."

...వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 30

మంగళ వారము

సాంకేతిక విద్యాసంస్థలో ప్రవేశము

ఈవారము క్రొత్తఢిల్లీలో నొక సమావేశమునందు ప్రసంగించుచు, విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ గారు చేసిన ఉపన్యాసము దేశీయులందు గమనించదగి యున్నది. ఈ ఉపన్యాసమునందు వారు సాంకేతిక విద్యాసంస్థలలో ప్రవేశము యిచ్చుసందర్భమున జరుగుచున్న అవకతవకలను, అక్రమాలను, అన్యాయాలనుగూర్చి ప్రస్తావించియున్నారు. రాజకీయాలప్రభావము మరియు ఒత్తిడివలన, అందరికి సమాన అవకాశాలు కలిగించవలెనను ఉద్దేశమువలన. సరియైనవారు ఇంజనీయరింగ్ కళాశాలలలో ప్రవేశించుట జరుగుట లేదని శ్రీ దేశ్‌ముఖ్ గారు తెలిపియున్నారు. కులాలకు, మతాలకు నిష్పత్తినినిర్ణయించి, విద్యాసంస్థలలో ప్రవేశమునకు దానిని ప్రధాన ప్రాతిపదిక గావించుటవలన, జాతిలోదాగుకొనియున్న ప్రతిభను, దేశాభ్యుదయముకొరకు వినియోగించుకొనుట జరుగుట లేదని దేశ్‌ముఖ్‌గారి ఉపన్యాసము వెల్లడిచేయుచున్నది.

కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఇంజనీయరింగ్ మరియు ఇతర కళాశాలల ప్రవేశము విషయములో జోక్యము అనవసరముగా కల్పించుకొనిన నిదర్శనాలు తమ దృష్టికి వచ్చినవనియు, ఇందువలన చాలచెడ్డ ఫలితాలు కలుగు ప్రమాదము కనుపించుచున్నదనియు, శ్రీ దేశ్‌ముఖ్ గారు హెచ్చరించినారు. ఇటువంటి సంఘటనలు జరిగిన నిదర్శనాలు దేశములో సర్వత్ర కనుపించుచున్నవి. కొన్నిసందర్భాలలో ప్రిన్సిపాళ్ళను మరియు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులను ఒత్తిడిచేసి, లొంగదీసి, తమ అభిప్రాయాల ప్రకారము పనిజేయించుకొనిన ప్రభుత్వాల నిదర్శనాలగూర్చి కూడ శ్రీదేశ్‌ముఖ్ ప్రస్తావించిరి తత్ఫలితముగా, సాంకేతికవిద్యకు మరియు ఉన్నతవిద్యకు యెంత మాత్రము [illegible] రానటువంటి సరుకు సాంకేతిక సంస్థలలో ప్రవేశించుట జరుగుచున్నది. డిగ్రీతీసికొనిన తరువాత పదిసంవత్సరాల వరకుకూడ వీరికి తగినయోగ్యత అలవడు అవకాశము లేదని శ్రీ దేశ్‌ముఖ్ చాల గట్టిగా మందలించి యున్నారు.

జాతి అభ్యుదయముకొరకు యువకుల ప్రతిభ సద్వినియోగము కావలెను. ఈ ప్రతిభను వినియోగించుకొనక పోయినచో ప్రభుత్వాలు దేశముపట్ల, జాతిపట్ల మహాపరాధము చేసినవికాగలవు.ప్రపంచమువిజ్ఞానరంగములో అతివేగముగా ముందడుగువేయుచున్నది. తదనుగుణముగా మనముకూడ మన దేశములోని యోగ్యత, మేధాశక్తి. ప్రతిభా సంపదలను ఉపయోగించుకొనవలసి యుండును. అయోగ్యులు, ప్రతిభలేనివారు సాంకేతిక సంస్థలలో ప్రవేశించి, చౌకబారు డిగ్రీలు తీసికొనుటవలన దేశానికి ఘోరమైన అపకారము జరుగగలదు. సరియైనవారు సరియైన పదవులలో లేనందువలన దేశాభివృద్ధి స్తంభించి పోగలదు. అసమర్థులైన ఇంజనీయర్లవలన కోట్ల రూపాయల ఖర్చు జరిగిన ప్రాజక్టులు కూలి, కొట్టుకొని పోయి, ధ్వంసము కాగల ఘోర ప్రమాదము ఉన్నది. అశక్తులైనవైద్యుల వలన, రోగులు, వైకుంఠలోకానికి విమానయాత్రను సత్వరముగాచేయుట జరుగును. కాని చికిత్సకుమాత్రము మేలుకలుగజాలదు. శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ చేసిన హెచ్చరికను గమనించి, సక్రమ మార్గమున పురోగమించవలసియున్నది.

అరబ్ రిపబ్లిక్, ఇరాకులమధ్య సన్నిహితత్వం

అవసరమని నాసర్‌కు ఇరాక్ ప్రధాని కాశీం లేఖ

కైరో, డిసెం 29

ఐక్యఅరబ్ రిపబ్లిక్, ఇరాక్‌ల మధ్య సన్నిహిత అవగాహనం ఉండాలని ఇరాక్ ప్రధాని కరీంకాశీం ప్రెసిడెంట్ నాసర్‌కు వ్రాసినట్లు తెలుస్తున్నది.

గత జూలైలో ఇరాక్ విప్లవం జరిగిన వెంటనే ప్రధాని కాశీంను కలుసుకోవాలనే వాంఛను నాసర్ తెలిబుచ్చారు. కాని కమ్యూనిస్టుల ఒత్తిడికిలొంగి కాశీం యీ సమావేశానికి అంగీకరించలేదు.

అరబ్ ఐక్యతకు కృషిచేస్తున్న ప్రెసిడెంటు నాసర్ అరబ్ జాతీయతకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని కమ్యూనిస్టుల్ని గత వారంలో తీవ్రంగా విమర్శించారు. నాసర్ విమర్శకు ఇరాక్‌లో ఫలితం కనిపించింది. ఇరాక్‌లోని మార్పులు అరబ్ రిపబ్లిక్-రష్యాల సంబంధాలు కొంత వరకూ చెడిపోవడానికి కారణమయినవి.

భోపాల్‌కు 10 కిలోవాట్ల షార్ట్‌వేవ్ ప్రసార యంత్రం

జనవరి 5న డాక్టర్ కేస్కార్ ప్రారంభోత్సవం

క్రొత్తఢిల్లీ, డిసెంబర్ 29

కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖమంత్రి డాక్టర్ బి. వి. కేస్కార్ జనవరి 5వ తేదీన భోపాల్ రేడియో కేంద్రంలో 10 కిలోవాట్ల షార్టు వేవ్ ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం చేయగలరు. దీనివల్ల భోపాల్‌కు చుట్టుగల 500 మైళ్ళ ప్రాంతానికి రేడియో ప్రసారాలు చక్కగా వినరాగలవు.

ఉత్కళ పి.సి.సి.

అధ్యక్షుని రాజీనామా

కటక్ డిసెంబరు, 29

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేటి ఉదయం బీరేన్‌మిశ్రా అధ్యక్షస్థానానికి ఇచ్చిన రాజీనామాను అంగీకరించినది.

ఉత్కళ పి- సి- సి- ఈతనిస్థానే క్రొత్త అధ్యక్షుని ఎన్నుకోగలదు.

సాంఘిక, ఆర్థిక కార్యక్రమాలు

సమన్వయ పరచబడినప్పుడే స్త్రీలకు ప్రయోజనకరమని శ్రీమతి రక్షాచరణ్

కాన్పూరు, డిసెంబరు 29

అఖిలభారత మహిళామహాసభ అధ్యక్షురాలు శ్రీమతిరక్షాచరణ్ నేడిక్కడ అఖిలభారత మహిళా మహాసభ 28వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ వివిధ వర్గాల స్త్రీలు తమ కుటుంబ ఆదాయాల్ని హెచ్చించుకోడానికి లేక జీవనానికి సరిపోయే వేతనాన్ని సంపాదించడానికి వీలయేఆర్థిక కార్యక్రమం ఉంటే సాంఘిక సేవ శాశ్వతమైన విలువనిస్తుందన్నారు.

ఎక్కడచూసినా సంక్షేమ కార్యక్రమాలు లేక ఆర్థిక కార్యక్రమాలు వాటంతటవి పరిపూర్ణంగా ఉన్నట్లు తోచదని ఆమెఅన్నారు. అవి సమాజ ముఖ్యావసరాల్ని అరుకొనలేవు మరో మాటల్లో చెప్పాలంటే సమాజ సంక్షేమం ఆర్థిక కార్యక్రమం సమీకృతం కావాలి అందువలన సాంఘిక, ఆర్థిక కార్యక్రమాలను సమన్వయపర్చడమే నేటి ముఖ్యసమస్య అని ఆమె అన్నారు.

స్త్రీలు ప్రయోగాత్మకంగా ఆర్థిక సమస్యల్ని ఎదుర్కోవాలనీ, ఏవో సూత్రాలు, సిద్ధాంతాల్ని వల్లెవేయడంవలన ప్రయోజనం లేదనీ ఆమె అన్నారు. మనకు గుప్పెడన్నా లేకపోయినా పారిశ్రామిక యుగం వచ్చింది దేశ ఆర్థికాభ్యున్నతికి భారత స్త్రీకూడా యితోధికంగా సహాయపడాలనడంలో సందేహంలేదు, శతాబ్దాల తరబడి వారు నూలు వడుకుట నేత, చేతిపనులు, కుటీరపరిశ్రమలలో పురుషులతో సహకరించి పనిచేశారు. అదేసమయంలో గృహకృత్యాలు, పిల్లల పోషణవన్నుల్ని నిర్వహించారు. క్రొత్తపారిశ్రామిక వ్యవస్థలో స్త్రీ ప్రతిరోజూ 8 గంటలపాటు యింటి బయట ఉండాలి, వంట ఎవరుచేస్తారు. పిల్లల్ని ఎవరుచూస్తారు, పిల్లల రక్షణశాలలు, హోటళ్ళు సరియైనవా? శిక్షితురాలైన నర్సు, వంటమనిషి తల్లికంటెబాగాచేయవచ్చును.సమస్యను బాగా పరిశీలించాలి.

ఆహార సమస్యను ప్రస్తావిస్తూ [illegible] పంటలు తక్కువ,పిల్లలుఎక్కువఉన్నారు. అయ్యే మనదేశంలో కుటుంబ [illegible] సరియైన పరిష్కారమన్నారు. [illegible] కొరత చాలా నిరుత్సాహ[illegible] దన్నారు. ప్రొడుసు [illegible] తిండిగింజల నిల్వలకు ఉద్యమ[illegible] ప్రారంభించాలని ఆమెస్త్రీలకువిజ్ఞప్తి చేశారు-

---

అయూబ్‌ఖాన్ బెదిరింపులు

చిటగాన్, డిసెంబరు 29

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ నిన్న యిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ సరిహద్దు వివాదాలు ఎడతెగకుండాకొనసాగితే ఎలా సమాధానం చెప్పాలో పాకిస్తానుకు తెలుసునన్నారు- ఇండియాతో శాంతి, స్నేహాలతో మనాలని మనం వాంఛిస్తున్నట్లు ఇండియాకు నచ్చచెప్పలేకపోయామన్నారు.

కాశ్మీర్, కాలువనీటి వివాదాలు పాకిస్తాన్‌కు జీవన్మరణ సమస్యలని ఆయనన్నారు- కాశ్మీర్‌ను విముక్తం చెయ్యటానికి అవసరమైతే పాకిస్తాన్ ఎన్ని త్యాగాలైనా చేస్తుందనిఆయన్నారు- కాలువనీటిని నిలిపివేస్తే పశ్చిమ పాకిస్తాన్‌లో అనేక భాగాలు ఎండిపోతాయి,ఆకలితోచావడంకంటే మనప్రజలు యితరపద్ధతులలో చావడానికి సిద్ధపడుతారు.

పాకిస్తాన్‌లో మైనారిటీల విషయాన్ని కూడా ప్రస్తావించి వారిలో విశ్వాసాన్ని కలిగించడానికి మెజారిటీ వర్గం ప్రయత్నించాలన్నారు-

---

ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విభజించాలి

మధులిమాయే అభిప్రాయం

భోపాల్, డిసెం 29

లోహియాకుచెందిన సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు మధులిమాయే నిన్న యిక్కడ మాట్లాడుతూ ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని వెంటనే విభజించి సంయుక్త మహారాష్ట్ర, మహాగుజరాత్ రాష్ట్రాలను ఏర్పాటుచేయాలన్నాడు. అయితే సంయుక్త మహారాష్ట్ర సమితి, మహాగుజరాత్ జనపరిషత్ ప్రారంభించిన ఆందోళనను విమర్శించాడు

ఓట్లను పొందడానికే ఆ ఆందోళనలు ఉద్దేశించబడినవన్నాడు. ప్రస్తుతం సోషలిస్టుపార్టీ పరిస్థితి దీనంగా ఉన్నదనీ, అయితే సభ్యులు విశ్వాసంతో, ఉత్సాహంతో పనిచేస్తే మంచి రోజులు రాగలవనీ అన్నాడు.

ఇండియాలో మార్షల్ టిటో పర్యటన

జనవరి 13 నుండి 19 వరకు

మద్రాస్, డిసెంబర్ 29

యుగోస్లావ్ అధ్యక్షులు మార్షల్ టిటో వచ్చే నెల భారతదేశాన్ని పర్యటించుటకు వచ్చినప్పుడు మహాబలిపురంలోని ప్రఖ్యాత శిల్పాన్ని తమిళనాడులోని కొన్ని సుందర దేవాలయాల శిల్ప ప్రౌఢిమను తిలకించగలరు

ఇండోనీషియానుండి మార్షల్ టిటో తమ స్వంతనౌక 'గాలెబ్'లో మద్రాస్‌కు జనవరి 18వ తేదీ ఉదయం వస్తున్నారు. అదేరోజు వారు మహాబలిపురం శిల్పాలను, కాంచీపురంలోని దేవాలయాలను దర్శిస్తారు. ఇవి మద్రాస్‌కు 50 మైళ్ళ దూరంలోగలవు మరుసటి ఉదయమే మార్షల్ టిటో ఢిల్లీ వెళ్ళగలరు. జనవరి 17న మార్షల్ టిటో తిరిగి మద్రాస్‌కువచ్చి ప్రత్యేక రైలులో మధురకువెళ్ళి మీనాక్షి దేవాలయాన్ని దర్శిస్తారు. అక్కడినుండి తిరుచ్చికివెళ్ళి జనవరి 19 శ్రీరంగం చేరుకొంటారు. అదేరోజు సిలోన్ బయలుదేరుతారు.

---

64 గురు సోషలిస్టుల అరెస్టు

బొంబాయి సెక్రెటేరియట్ ముందు ప్రదర్శనల సందర్భంగా

బొంబాయి, డిసెంబర్ 29

కేంద్ర హోంమంత్రి పండిగోవిందవల్లభపంత్ అధ్యక్షతన పశ్చిమప్రాంతీయ మండలి లోబొంబాయి సెక్రెటేరియట్‌లో సమావేశమవుచుండగా ఆ ప్రాంత మందు ప్రదర్శనల జరుపగూడదన్న నిషేధాజ్ఞను ఉల్లంఘించడంవల్ల బొంబాయి పోలీసులచే నిన్న 64గురు సోషలిస్టు కార్యకర్తలు అరెస్టు చేయ బడినారు. దాదాపు 800 సోషలిస్టు పార్టీ కార్యకర్తలు సంయుక్త మహారాష్ట్ర కావాలని మైసూర్‌లోని కొన్ని ప్రాంతాల ఇందు చేర్చాలని కోరుతూ నినాదాల చేశారు.

బహుముఖ అమ్మకం పన్ను తగ్గింపు

భారత వాణిజ్యమండలి సూచన

న్యూఢిల్లీ, డిసెం 29

భారత వాణిజ్య పరిశ్రమలమండలి అమ్మకం పన్ను సమీకరణ మరియు బహుముఖ అమ్మకంపన్ను రేట్లను తగ్గించడం అవసరమని సూచించారు.

సాధ్యమైనంత తొందరలో పన్నుబదర్యాప్తు కమిషన్ సూచించిన అంతరరాష్ట్రీయ పన్నుల కౌన్సిల్‌ను నెలకొల్పాలని మండలి సూచించినది,

అంతరరాష్ట్రీయ పన్నుల విధింపు మున్నగు విషమసమస్యల్ని ఆ కౌన్సిల్ అభిప్రాయానికి నివేదించాలనిపేర్కొన్నది. పరిశ్రమలు, వ్యాపారం ఎదుర్కొనే యిబ్బందుల పరిష్కారంలో కూడ ఆ కౌన్సిల్ ఎక్కువగా ఉపయోగపడగలదని మండలి పేర్కొన్నది.

రోగాలను కుదిర్చే ఉష్ణ జలాలు

తాష్కెంట్, డిసెంబరు 29

రోగాలను కుదిర్చే ఒక ఉష్ణ జలాశయం తాష్కెంటుకు సమీపంలో కనుగొనబడింది. సోవియటు విజ్ఞాన శాస్త్రవేత్తలు ఈ ఉష్ణ జలాలతో పరిశోధనలను జరుపుతున్నారు

ఈ ఉష్ణ జలాల సహాయంతో అనేక వ్యాధులను నయంచేయవచ్చునని తెలుస్తున్నది. చర్మవ్యాధులను నయంచేయడానికి, గర్భాశయ వ్యాధుల నివారణకు యీ జలాలు బాగా ఉపయోగపడుతాయి, ఈ జలాశయానికి సమీపంలో రెండు హాస్పిటళ్ళు నిర్మింపబడ్డాయి.

కరాచిలో అనాథ బాలికల గృహాలు

పురుషులు నడపరాదని

ప్రభుత్వ ఆర్డినెన్స్

కరాచి డిసెంబర్ 29

బాలికలకై అనాథ శరణాలయాల పురుషులు నిర్వహించడాన్ని ఒక ఆర్డినెన్స్‌ద్వారా పాకిస్థాన్ ప్రభుత్వం నిషేధించినది. ఇకనుండి అనాథ శరణాలయాల నిర్వహణకు జిల్లా మెజిస్ట్రేట్లనుండి లైసెన్సుల పొందవలసి ఉంటుంది.

.....

ప్రార్థన అంటే ఏమిటి?

శ్రీ కేశవయ్యజీ ప్రసంగం

(స్వ.వి)

గుంటూరు, డిసెం 29

శ్రీ సాయిబాబాకు కావల్సింది హృదయం. అంతేగాని పైవేషాలు గావు, ఈ విషయం బాగా జ్ఞాపకం ఉంచుకోండి. ఈ దృష్ట్యా ఆయనను నిష్కల్మష హృదయంతో, నిష్ఠతో దీక్షతో కనీసం ప్రతి రోజూ ఒక పావుగంట అయినా ప్రార్థించండి- ప్రార్థించటం అంటే కొర్కెలు కోరుకోవటంగాదు. స్వలాభం దృష్టిలో ఉంచుకొని ప్రార్థించటం అనేది ఎన్నడూ పనికిరాదు. నీ కోర్కెలు ఆయనకు తెలుసు. నీ వంతల్లా ఆయనను చిత్తశుద్ధితో జపించటమే. నిజమైన భక్తుడు ఎక్కడున్నా ఆయన వెతుక్కుంటూ అతని సహాయార్థం వస్తాడు. బాబాకు రాత్రింబగళ్ళు తన భక్తుల విషయమే "అని పూజ్య శ్రీ స్వామి కేశవయ్యజీ ఈ మధ్య శ్రీ సాయిబాబా భజనమండలి వారి దశమ వార్షికోత్సవ సమయములో జరిగిన మహాసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

మహాసభ శ్రీ కన్యకా పరమేశ్వరీ సత్రంలోని ప్రత్యేక పందిరిలో ఏర్పాటయింది అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ ఎం. రామమూర్తిగారు సభాధ్యక్షత వహిస్తూ, గత శతాబ్దిలో దేశములో ఆధ్యాత్మిక, మత, సంబంధమైన విపర్యయ దేశాన్ని జారిచ్చులాగ అలముకొన్నదనీ, కాని గత కొన్ని ఏళ్ళనుంచి తొందరు శ్రీ సాయిబాబా వంటి మహనీయుల వలన ఆక్లిష్ట పరిస్థితి తొలగిపోయే అవకాశాలు కనిపిస్తున్నవనీ, నిజంగా ఇది సంతోషించవలసిన అంశమని అన్నారు.

అనంతరంపూజ్యశ్రీ స్వామి కేశవయ్యజీ ఉపన్యసిస్తూ, పూర్వ జన్మలో పుణ్యం చేసికొంటే, ఈ జన్మలో దాన్నుసునరించే దైవసహాయం అనేది లభిస్తుంటుందనీ, అంతే తప్ప మరో విధంగా జరగదనీ, ప్రారబ్ధకర్మను ఎవరం తప్పించుకోలేమనీ, భగవల్లీలలు దురవగాహాలు, అనిర్వచనీయాలు అనీ అన్నారు. లౌకిక ధర్మాలు, అధ్యాత్మిక దృక్పథం బాగా ఉండి, ధర్మం వాలుగు పాదాల నడుస్తున్న ద్వాపర యుగంలోనే అనాటి ప్రజలు శ్రీకృష్ణ భగవానుని లీలలు కనుక్కొనలేకపోతే, అవినీతికి, అధర్మానికి తలొగ్గి పాప పుణ్యాలు విస్మరించి విచ్చలవిడిగా విహరిస్తున్న మనం ఈ నాడు ఏ విధంగా భగవంతుని లీలలు కనుక్కోగలం చెప్పండి అని శ్రీ స్వామి కేశవయ్యజీ ప్రశ్నించారు.

"ఉన్నదాంట్లో ఇతరులకు దానం చేయటం నేర్చుకోండి. అలా లీలల కచ్చించే పుణ్యం సంపాదించి పెడుతుంది ఇది బాగా జ్ఞాపక ముంచుకోండి అని గట్టిగా చెబుతున్నాను. అంతేగాదు మరొక సంగతిగూడాను.

సత్యం చెప్పటానికి ఎప్పుడూ వెనుకంజ వేయవద్దు ఇది చాలాముఖ్యం అనిగూడా పూజ్య శ్రీ స్వామి కేశవయ్యజీ అన్నారు.

"కొందరు చేవుణ్ణి కొలుస్తుంటారు. అది చేయటంలో ఉద్దేశంపైన పక్కనా బాగా దొరకాలని ఉంటుంది. కొందరు పాపాలుచేస్తూ, అంచాలు మొదలైనవి పడుతూ వేరొక ప్రక్క పాప పరిహారార్థం జపాలు చేస్తుంటారు. ఇంతకన్నా ఘోరమైన విషయం మరొకటి లేదు నేనేదో తప్పుడుపని చేస్తాను, నన్నుగహించు మంచే దేవుడు అనుగ్రహిస్తాడా? అది ఎన్నడూ జరగదు. నిష్కామ బుద్ధితో చేసిన ప్రార్థనే నిజమైనది. అదే భగవంతునికి వినిపిస్తుంది"

ఆయన ఇంకా ఇలా అన్నారు. "తననే కొలువుమని బాబా ఎన్నడూ చెప్పలేదు. ఏ దేవుణ్ణి మీరు మొదణ్ణించి జపిస్తుంటారో ఆయననే జపించండి మీకు విశ్వాసం ఎక్కడఉంటే అక్కడికే వెళ్ళండి."

అనంతరం ఆయన బాబాను నమ్మినవారి విషయంలో జరిగిన ఎన్నో అనుభవాలను వివరంగా తెల్పి, బాబాయందు గట్టిగా నమ్మకముంచి ప్రార్థనచేస్తే జరగనిపనిఅంటూ ఏదీ ఉండదని అన్నారు.

శ్రీ పి. చెంచురామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

గ్రామీణ మహిళల అభ్యున్నతి సాధన

అఖిలభారత మహిళా మహాసభ కర్తవ్యాన్ని గూర్చి శ్రీ వి. వి. గిరి సలహా

కాన్పూర్, డిసెంబర్ 29

అఖిలభారత మహిళా మహాసభ 28వ వార్షిక సమావేశాలకు ప్రారంభోత్సవంచేస్తూ ఉత్తర ప్రదేశ్ గవర్నర్ వి. వి. గిరి గ్రామీణ మహిళల ఇబ్బందుల నివారణకు వారి అభ్యున్నతికి ఈ సభ పాటుపడాలని సలహాఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాల మహిళలందు అజ్ఞానం చాలా ఉన్నది. వారిని విజ్ఞానవతులచేయాలి అని అన్నారు వీరు.

మహిళల ఉద్యోగ పరిస్థితిని ప్రస్తావిస్తూ శ్రీ గిరి చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలందు మహిళలకు శిక్షణ అవకాశాలు కల్పించాలని ఈ విధంగా చేయడంవల్ల స్త్రీలు తమ స్వంత ఇండ్లలోనే ఉండి తీరిక సమయాలలో పనిచేసి కుటుంబ ఆదాయాన్ని వృద్ధిపరచుకొనగలరన్నారు. మనదేశపు జనాభాలో మహిళలు సగంమంది ఉన్నారు. వీరిలో ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలుబహుకొద్ది వివిధ పరిశ్రమలందు 1956 లెక్కల అనుసరించి 3.0 లక్షలుమాత్రమే- గ్రామాలలో నేడు గూడా మధ్యతరగతి మహిళలు ఏమైనా పనులు చేయడం తమ గౌరవానికి లోపమని భావిస్తారు. వివిధ పనులుచేసే స్త్రీల ప్రయోజనాల రక్షించాలని గూడా వీరు సలహా ఇచ్చారు

కైరోకు ఇటలీ ప్రధాని రాక

కైరో, డిసెం 29

ఇటలీ ప్రధాని ఫాన్‌ఫాని జనవరి 6వ తేదీన నాలుగు రోజుల మకాంకై కైరోకు వస్తున్నారు. వీరు ఇక్కడ ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులునాసర్‌తో సంప్రదించగలరు.

యజమానులుగుమాస్తాల సంబంధాలు

గుమాస్తాలసంఘ ద్వితీయసభలందు మంత్రిశ్రీకొండా వెంకట రంగారెడ్డి వివరణ

[మా- వి-]

వరంగల్, డిసెంబరు 29

గుమస్తాలంటే నేటి ప్రపంచములో ముఖ్యాతి ముఖ్యులు. యజమాని, గుమస్తా ఒకేతీరుగా మెలగాలి. యజమాని ఆదాయంలో గుమస్తా కూడా భాగస్వామే. వారికి ఆదాయములో పంపకం జరుగాలి సమానత్వం అన్నిరంగాలలో రావాలి. ఎవరిబాధ్యతలను వారు గుర్తించి ప్రవర్తిస్తే ప్రభుత్వ జోక్యం అనవసరమౌతుంది అది లేనినాడు ప్రభుత్వం శాసనాల నిర్మించటం జరుగుతుందని రాష్ట్ర పోలీసు శాఖామంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు నిన్న సాయంత్రము ఇచట గుమస్తాల సంఘ ద్వితీయ మహాసభల ప్రారంభిస్తూ అన్నారు.

ఈ మహాసభలు శ్రీ దుర్గేశ్వరాలయంలో ఏర్పాటు చేయబడినవి. ఉదయం త్రివర్ణ పతాకావిష్కరణ కార్యవర్గ సమావేశం జరిగింది. సాయంత్రం దాదాపు 2 వేల మంది గుమాస్తాలతో శ్రీ రంగారెడ్డిగార్ని నగరంలోనిముఖ్య వీధులగుండా ఊరేగింపుగా సభాస్థలికి తీసుక వచ్చారు.

మంత్రి రంగారెడ్డిగారు ఆలయం ప్రవేశించి దుర్గేశ్వరుని సన్నిధికి వెళ్ళి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. తెలంగాణా కేసరి జిందాబాద్, గుమస్తాల సంఘం జిందాబాదు అనే నినాదాలు ప్రతిధ్వనించాయి.

ఈ సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ గోపికిషన్‌గారు అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ మడిపెల్లి కొమురెల్లిగారు ఆంధ్ర ప్రదేశ్ గుమస్తా సంఘ నాయకులు, జిల్లా సంఘాల ప్రతినిధులకు, స్వాగతం చెప్తూ శ్రీ రంగారెడ్డిగారు ఆంధ్ర ప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలని, వారికి భగవంతుడు శతాయుస్సును ప్రసాదించాలని కోరారు. ఆనాడే తెలంగాణా ప్రజల కష్టాలు దూరమౌతవని తాము ఆశిస్తున్నామని అన్నారు.

శ్రీ బండి రామన్నగారు రంగారెడ్డిగారికి స్వాగత పత్రం సమర్పిస్తూ గుమస్తాలకు జరుగుతున్న అన్యాయాలను తెల్పుకొన్నారు.

మంత్రి రంగారెడ్డిగారు మహాసభలనుప్రారంభిస్తూఇంకాఇలాఅన్నారు.

వర్తకులంటే గతంలో గౌరవంలేదు లేదు. నేడు దేశంలో మూడు వృత్తులకు [illegible] ఉంది. ఉద్యోగస్థులకు [illegible] దేశంలో సోషలిజం వ్యాప్తిస్తున్నది అందరూ సమానంగావుండాలి. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే భేదభావం ఉండరాదు,

నేడు రాజులు, ధొరలు, భూస్వాములు లేరు. డబ్బున్నవారి నుండి, భూములున్నవారినుండి ప్రభుత్వము డబ్బును, భూములను తీసుకొని దేశాభివృద్ధి కోసరం వినియోగం చేస్తున్నది. అందరూ సమానంగా వుండాలనే తలంపుతోనే మూడువేల ఆరువందల ఆదాయంకంటె ఎక్కువ ఆద

స్వయం వృత్తిగల ప్రజలగోష్ఠి

జనవరి 10, 11, 12 తేదీలయందు నిడుబ్రోలులో

నిడుబ్రోలు, డిసెం 29

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు, అఖిలభారత కిసాన్ సమ్మేళన్ ఉపాధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు.

ప్రణాళికాబద్ధమైన ప్రస్తుత ఆర్థిక విధానంలో స్వంత వృత్తిగల ప్రజల పాత్రను, వారిభవిష్యత్తును గురించి లోధించడానికి అఖిలభారత రైతు సమ్మేళన్ అధ్యక్షులైన ఆచార్య రంగాగారి ప్రతిభావంతమైన నాయకత్వాన నిడుబ్రోలులో నున్న భారత రైతాంగ విద్యాలయంలో ఒక గోష్ఠి జరుపబడుతుంది.

రైతులు, కళాకారులు మొదలగు స్వయంజీవనంగల ప్రజల హక్కులను, ప్రయోజనాలను పెంపొందించి, రక్షించడంలో ఆసక్తిగల యువకులందరిని యీ గోష్ఠిలో పాల్గొన ఆహ్వానిస్తున్నాము.

హైస్కూలు, కాలేజీ, విశ్వవిద్యాలయ విద్యార్థులు, రైతు సమ్మేళన్, చేనేత వెనుకబడిన తరగతుల అగ్రసైజర్లు. వైజ్ఞానిక సంఘాలకు సంబంధించిన వారిని యీగోష్ఠికి ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నాము.

ఈగోష్ఠికి రాగలవారు తమభోజన ఖర్చుల్ని భరించవలసి వుంటుంది.

కాసన సభ్యులు శ్రీ వి. రాజగోపాలవాయుడుగారు రెసిడెంటు మాస్టరుగా వుంటారు.

అభ్యర్థులు తమ దరఖాస్తుల్ని జనవరి 7వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు, బికింగ్ హోమ్‌పేట విజయవాడ – 2 చిరునామాకు పంపగోరుతున్నాము.

కులం, భాష ప్రాతిపదికపై రిజర్వేషన్‌లు

శ్రీ బూర్గుల ప్రాతికూల్యం

త్రివేండ్రం, డిసెం 29

కేరళగవర్నర్ శ్రీ బూర్గులరామకృష్ణారావు ఇక్కడొక సభలో ప్రసంగిస్తూ రాజ్యాంగంలో షెడ్యూలుకులాలు, ట్రైబ్స్‌కు కొన్ని ప్రత్యేకతలు, రిజర్వేషన్‌లు కల్పించబడినా కులము, భాష ప్రాతిపదికపై ప్రభుత్వోద్యోగాలలో రిజర్వేషన్లు దేశానికి కష్టదాయకమని ఇదితమవ్యక్తిగతఅభిప్రాయమని అన్నారు.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ల శిక్షణ

హైదరాబాద్, డిసెం 29

ఆంధ్రప్రదేశ్ మైసూరు మద్రాస్ కేరళ అండమాన్ నికోబార్ దీవుల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు రాజేంద్రనగర్‌లోని బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ల శిక్షణకేంద్రంలో జాబ్‌కోర్సు ట్రైనింగ్‌ను పొందుచున్నారు. వీరు ప్రాక్టికల్ వర్క్‌కై హైదరాబాద్ జిల్లాలోని చేవెళ్ల బ్లాకు గ్రామాలదర్శించారు.

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్కర్ల రెండు దినాల సమ్మె

హైదరాబాద్, డిసెం 29

హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్కర్లు నేడు-రేపు రెండుదినాల సమ్మె జరుపుతున్నారు. కార్మిక వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తూ సిటీఅలవెన్సుగా రు. 6, 57-58 లో లోనన్‌లను మేనేజిమెంటు ఇవ్వనందుకు నిరసనగా యీసమ్మె జరుగుతున్నది.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, డిసెంబర్ 31

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 హైదరాబాద్ బి వలె, 8-15హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్‌సంగీత్ (ఎ భ), 1-00 హైదరాబాద్ బి వలె, 1-50 తె-వా, 2-00 కానూన్ వార్తలు: నిలయ విద్యాంసుడు 2-10 ఉ-వా 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 హైదరాబాద్ బి వలె, 6-15 జలీల్ రూపకము (ఉర్దూ) రచన: అలీ అహ్మద్ జలీలీ 7-00 తె-వా, 7-15 ఆదాన్‌ప్రదాన్ 7-30 హైదరాబాద్ బి వలె, 8-30 ఢిల్లీనుండి రిలే) 8-50 సుగమ్‌సంగీత్ (ఎ భ). 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వలె, 10-00ఎమ్.జనార్దన్: సితార్ 10-30 హైదరాబాద్ బి వలె, 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె. వా, 7-15 పద్మాగోపాల కృష్ణన్ 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 అం-వా 8-15 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 సంగవల్లి 1-30 పద్మాగోపాల కృష్ణన్ 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వలె 2-10 వాద్య సంగీతము (భ). 2-30 వరెమొలిక: నిలయ విద్యాంసుడు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 "సంగీతోత్సవము" (మద్రాస్ నుండి రిలే, 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 అం-వా, 9-15 భక్తిసంగీతము: ఎస్. పి. సత్యనారాయణ బృందం (ఎ.భ), 9-30 "సంగీతోత్సవము" [మద్రాసునుండిరిలే], 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 పద్మాగోపాల కృష్ణన్ (హైదరాబాదు నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా 8-15హిం-వా, 8-30ప్రసారసమాప్తి.

మ॥ 1-00 టి. ఎస్. రాజరత్నం పిళ్ళై నాదస్వరం[భ], 1-30ను పొవా సర్కార్: భజన్ [భ], 1-40 విరామ సంగీతము 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 "సంగీతోత్సవం"[మదరాసు నుండి రిలే], 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 'సంగీతోత్సవం' [మదరాస్ నుండి రిలే], 8-30 జాతీయ ప్రసంగకార్యక్రమం 8-50 సంగీతోత్సవం(మద్రాస్‌నుండిరిలే),9-00 అం వా, 9-15 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము 9-30 "సంగీతోత్సవము ["మద్రాస్ నుండి రిలే] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దక్షిణ ధ్రువ రహస్యాలు

కనుగొనడానికి సోవియట్ సప్తవర్ష ప్రణాళిక

మాస్కో, డిసెంబర్ 29

దక్షిణ ధ్రువంలో పనిచేస్తున్న సోవియట్ పరిశోధకులు ఆ ప్రాంతము యొక్క రహస్యాలను కనిపెట్టడానికి 1959-60 మధ్య 3,250 మైళ్లు పర్యటించనున్నారని ప్రొఫెసరు సవెల్యేవ్ ఒక సోవియట్ పత్రికలో వ్రాస్తూ వెల్లడించారు.

సోవియటు సంశోధకులు మిర్నీ పరిశోధనాలయంనుండి బయల్దేరి, దక్షిణ ధ్రువం మీదుగా వోస్తోక్ కేంద్రానికి, లాజరేవ్ కేంద్రానికికూడా వెళ్తారు.

ఈ విధంగా సోవియటు సంశోధకులు దక్షిణ ధ్రువ ప్రాంతపు అంతరాంతరాల్లో పర్యటిస్తూ అక్కడి రహస్యాలను కనుగొంటారు. ఆ ప్రాంతంలోని మంచు యెంతదళసరిగాఉన్నదో కనుగొంటారు.

దక్షిణధ్రువప్రాంతము ఒకఖండమా లేక మంచుతో కప్పబడి ఉన్న ద్వీపసముదాయమా అన్న విషయాన్ని తెలుసుకొనటానికి యీ పరిశోధనలు చాలా ముఖ్యం.

గాంధార ప్రభువుల రాజధానిపుష్కళావతి

పెషావర్ సమీపంలో ఇటీవల త్రవ్వకాలలో బయల్పడిన వైనం

లాహోర్, డిసెం 29

25 వందల ఏళ్ళక్రితం భారత దేశాన్ని పరిపాలించిన గాంధార ప్రభువుల రాజధాని పుష్కళావతి శిథిలాలు పెషావర్‌కు సమీపంగా చార్‌సదా మైదానభూములందు ఈ మధ్య జరిపిన త్రవ్వకాలవల్ల బయల్పడినవి. క్రీస్తుపూర్వపు ఆ కాలంలో ప్రఖ్యాతి వహించిన పట్టణమని మధ్య ఆసియా మరియు హిందూదేశము మధ్య వాణిజ్యానికి ఇది కూడలిగా ఉండేదని చరిత్రప్రసిద్ధికలదు.

327 బి. సి-లో అలగ్జాండర్ భారత దేశంపై దండెత్తి నప్పుడు ఈ పట్టణాన్ని ఆక్రమించుటకు అతనికి నెల రోజులు పట్టినదట.

బొంబాయికి పండిత్ పంత్ రాక

బొంబాయి, డిసెంబర్ 29

కేంద్ర హోం మంత్రి పండిత్ గోవింద వల్లభ పంత్ బొంబాయిలో మూడు రోజుల మకాంకై నిన్న జల్‌గామ్‌నుండి రైలులో వచ్చారు. స్టేషన్‌లో వీరికి బొంబాయి గవర్నరు ప్రకాశ ముఖ్యమంత్రి వై. బి. చ్యవాన్ ఆర్థికమంత్రి డాక్టరుజీవరాజ్ మెహతా, బొంబాయి ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీస్ తదితర అధికారులు స్వాగతమిచ్చారు.

.....

అహ్మదాబాద్ నగర బడ్జెటు

అహ్మదాబాద్, డిసెం 29

1959-60 సంవత్సరపు అహ్మదాబాద్ మున్సిపల్ బడ్జెటులో సాధారణ మరియు నీటిపన్ను హెచ్చింపబడినది. ఈపన్నుల హెచ్చింపువల్ల అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అంచనావేయబడిన అదనపు ఆదాయం రు. 16 లక్షలు. ఈ క్రొత్తబడ్జెటును మున్సిపల్ కమిషనరు కాంతవాలా ప్రతిపాదించాడు.

ఇండియా సైన్సెస్ ఆఫ్ అకాడమీ

బరోడాలో 24 వ వార్షిక సభల ప్రారంభం

బరోడా, డిసెంబరు 29

బరోడా మహారాజా ఫతేసింగ్ గాయక్వాడ్ ఇక్కడ బరోడా విశ్వవిద్యాలయ హాలులో ఇండియన్ సైన్సెస్ ఆఫ్ అకాడమీ 24వ వార్షిక సమావేశాలకు ప్రారంభోత్సవము చేశారు.

భారత దేశపు అన్నిప్రాంతాల నుండి ప్రఖ్యాత సైంటిస్టులు పాల్గొంటున్న ఈసభలకు డాక్టర్ సి.వి. రామన్ అధ్యక్షతవహిస్తున్నారు. సైంటిస్టులు తమ కృషిని సాధారణ ప్రజల సంక్షేమానికి ఉపయోగపడేలా చేయాలని బరోడా మహారాజా ఈసభల ప్రారంభిస్తూ సలహాఇచ్చారు. మనదేశం ఆహార కొరత జనాభా సమస్యలవంటి క్లిష్టమైన వానిని ఎదుర్కొంటున్నదని సైంటిస్టులు వీని అన్నింటికి పరిష్కార మార్గాల వెదకాలనికోరారు.

.....

స్టోవల్ల వళ్లుకాలి ఆస్పత్రిలో చేర్చబడిన యువతి

హైదరాబాద్, డిసెంబర్ 29

స్టోవు వాడటంలో ఒకే తడవ మంటవచ్చి వళ్లుకాలిన స్థితిలో యాకుత్‌పురకు చెందిన 18 సంవత్సరాల యువతి ఊర్మిళాదేవి ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చబడినది. ఈమె ముఖము కుడిచేయి కుడికాలు కాలి బొబ్బలు వచ్చినవి.

రష్యన్‌భాషలో 'హితోపదేశం'

ఎక్కువ ప్రజాదరాన్ని పొందుతున్న బాలలగ్రంథం

కొత్తఢిల్లీ, డిసెంబర్ 29

మాస్కోకు చెందిన ప్రభుత్వ బాలసాహిత్య ప్రచురణాలయంవారు "హితోపదేశం" యొక్క ఒక సరికొత్త రష్యన్ అనువాదాన్ని ప్రచురించారు.

"హితోపదేశ"కథలుపుట్టియిప్పటికి వెయ్యిసంవత్సరాలు గడిచినా ఇప్పటికి గూడాఅవి మన అభిమానాన్ని చూరగొంటూనే ఉంటున్నాయి. పూర్వంలాగనే పాఠకుల హృదయాలను కదిపి, ఉద్విగ్నపరుస్తున్నాయి.

మందబుద్ధులైన రాకుమారులకు జీవిత మార్గాన్ని, రాజనీతిని బోధించడానికి విష్ణుశర్మ అనే పండితుడు జంతువుల కథల రూపంలోచెప్పినయీ భారతీయ నీతికథలు నేడు ప్రపంచ బాలలందరి సొత్తయ్యాయి. ఇవి ప్రపంచమంతటా బహుళ ప్రచారంలో ఉన్నాయి. అనేక ప్రపంచ భాషల్లోకి అనువదింపబడ్డాయి. 1911-1913 లో సంస్కృత మాతృక నుండి ఒక రష్యన్ అనువాదం తయారుచేయబడింది.

ప్రస్తుతపు రష్యన్ అనువాదం ఢిల్లీలోని రాజ్‌పాల్ అండ్ సన్స్‌వారు ప్రచురించిన హిందీ పాఠంనుండి తయారుచేయబడింది. ప్రాథమిక, మాధ్యమిక విద్యార్థులలోసం ఇప్పటి అనువాదం ఉద్దేశింపబడుతున్నది. అయినప్పటికీ అది పెద్దవారికి కూడా చదవడానికి ఆసక్తిదాయకంగా ఉంటుంది. భారతీయ జానపద కథల అద్భుత ప్రపంచంతో పరిచయం యేర్పడి ఆనందాన్ని పొందుతారు. "హితోపదేశ" కథల సంకలన కర్త నారాయణఅని చెప్పబడుతున్నా ఆధునిక "హితోపదేశం" భారతీయ ప్రజల ప్రతిభవల్ల జన్మించిందనే చెప్పవచ్చును. తరాలు గడిచిన కొద్దీ యీ కథలు మారుతూ వచ్చాయి.

ప్రస్తుతఅనువాదాన్ని విక్టోరోవ్, ఆర్. చెర్యకోవాలు తయారుచేశారు. ఈపద్యాలను అనువదించడం కొంత కష్టమవడంవల్ల కొన్నిటిని గద్యంలోకి అనువదించారు. మరికొన్నిటిని పూర్తిగా వదిలివేయవలసివచ్చింది

భారతీయ చిత్రకారుడు మురళి ఆర్. అచలేకర్ వేసినబొమ్మలతోయీ పుస్తకం అతిసుందరంగా అచ్చువేయబడింది. ఈచిత్రాల మూలంగా గ్రంథానికి భారతీయ వాతావరణం చేకూరింది. భారతీయ జానపద కథలు, భారతీయ ప్రకృతి దృశ్యాలు వీటి ద్వారా రష్యన్ పాఠకులకు మరింత చక్కగా అర్థమవుతాయి.

సోవియట్ బాలలలో యీపుస్తకం చక్కని ఆదరణను పొందింది.

1-1-59 గురువారము నుండి గొప్ప విడుదల

నైగ్రా పిక్చర్స్

"వెస్ట్ క్లాక్"

(పదిగంటలు)

తా॥ గీతాబాలి, షేక్‌ముక్తార్, సురేష్, మీర్లాముస్రాఫ్, యాకూబ్, దేశిఇరాని.

దర్శకత్వం: జుగల్ కిషోర్. సంగీతం: గాయ్‌గంగోలి.

ఒకే పర్యాయము:

స్టేట్ హైదరాబాద్. తాజ్‌మహల్ సుల్లేపల్లి. సుభాష్ ముషీరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

(Trupix) రూపమ్ పిక్చర్స్ విడుదల.

1959 జనవరి 2 నుండి ప్రారంభము

వినోదవంతమయిన సర్కస్, ఇంపైన సంగీతముతో మిమ్ముల ఆకర్షించు చిత్రము.

శరత్ ఫిలిమ్స్

పులి చేసిన పెళ్లి

[తెలుగు]

ఒకే పర్యాయము:

చిత్రా సికింద్రాబాద్. ??? హైదరాబాద్. లక్ష్మి-వరంగల్. మరియు అశోక్-నిజామాబాద్

(Cima) (పూర్ణా విడుదల)

నేటి రాత్రి నేటి రాత్రి

తస్వీరిస్తాన్‌వారి

పంచాయత్

సుందర్భాయి, శ్యామ, రాజ్‌కుమార్, జబీన్, నజీర్, సంధ్యా, స్వయలాల్, కుల్‌దీప్ కౌర్, అమర్ బాబు, దేశి ఇరాని, నూతన నటుడు మనోజ్.

దిల్‌షాద్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్

దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నాణ్యమైన 4 వ సంయుక్తవారము.

జయంతి పిక్చర్సు వారి

పెళ్లినాటి ప్రమాణాలు

నటవర్గము:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు.

దీపక్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

ఆటలు: 6-00. మరియు 9-30 గం॥

(Cima) నవయుగ రిలీజ్.

హెర్క్యులిస్



నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది... అది జీవిత భాగస్వామి

ఇంటివద్ద ఒక హెర్క్యులిస్ సైకిల్ ఉంటే, ఆఫీసు-మార్కెట్టు-బడి—ఇవన్నీ సులభంగా అందుబాటులో ఉంటవి. ప్రతి వారికి ఎక్కువ తీరిక కూడ చిక్కుతుంది. నాన్నగారు ఇంటికి త్వరగా వస్తారు. అమ్మకు కావలసిన వస్తువులన్నీ సకాలంలో అందుతాయి. కుటుంబంలో ఎక్కువ సంతుష్టి ఏర్పడుతుంది. జీవితంలో మనిషికి హెర్క్యులిస్ ఉపయోగపడినంతకాలం పనికివచ్చే ఇతర వస్తువులు బహు కొద్దిగా ఉంటవి.

శ్రేష్ఠమైన సైకిళ్ళను తయారుచేయటంలో దాదాపు 50 సంవత్సరాలు గడించిన అనుభవంతో టి.ఐ. సైకిల్స్ వారి ఆధునిక కర్మాగారంలో హెర్క్యులిస్ ఉద్యోగాన్ని నిర్దుష్టంగాను తయారుచేయబడింది. అది అందంగా ఉంటుంది. ఏమాత్రం శ్రమ లేకుండా సాఫీగా నడుస్తుంది. అందుపల్ల ఈ రోజుల్లో మీరు కొనగల సైకిళ్ళలో హెర్క్యులిస్ ప్రశస్తమైనది.

మీ సైకిల్ మీకు పెట్టుబడి

హెర్క్యులిస్

మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం

తయారీ: టి. ఐ. సైకిల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు

టయర్లను మార్చే సమయము వచ్చిందా?

ఎఱ్ఱని చుట్టురేఖగల టయర్లనే కొనండి!

ఇండియా సూపర్ టయర్లపీడగల మపరిచితమైన ఎఱ్ఱని చుట్టురేఖ మంచి పనితనమునకు, ప్రయాణములో సౌఖ్యమునకు మరియు రక్షణకు గుర్తు!

టయర్లలో శ్రేష్ఠమైన ఇండియా సూపర్ టయర్లనే కొనండి!



ఇండియా సూపర్

ట్యూబ్‌లెస్ లేక ట్యూబు కలది

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

IT. 7290

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనిని అగ్రిమెంటు కుదుర్చుకున్న తర్వాత ఆరు నెలలలోగా పూర్తిచేసి ఇవ్వడానికిగాను 18-1-1959 నాడు మధ్యాహ్నం 1 గంటవరకు నిర్ణీత ఫారంపై టెండర్లు స్వీకరింపబడుతాయి.

పని	దాదాపు ఖర్చు	ఎర్నెస్టుమనీ
నం. 225 కె. బి. 1/12'-0" ఆర్చి వంతెనను ఆర్.సి.సి. స్లాబ్ క్రిందికి మార్చి నిర్మించుట – కాగజ్‌నగర్ అండ్ నిర్మూరు టౌన్ మైలు 909 కె.బి. మధ్య క్రాసింగ్ స్టేషన్ ఏర్పాటుతో కలుపుతూ 8/18'-0" ఆర్.సి.సి. స్లాబ్‌కు విస్తరించుట.	రు. 55000/-	రు. 1400/-

ఇతర వివరాలు రు. 2 విలువచేసే టెండరు ఫారాలు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్–కన్‌స్ట్రక్షన్), సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

నేటి రాత్రి నేటి రాత్రి

నటీనటులు :– * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి, నాగయ్య, * సంధ్య, * రమణారెడ్డి.

దర్శన కర్త	సంగీతం:	కెమెరా:
భాస్కర్ రావు.	ఘంటసాల.	కమల్ ఘోష్.

సాగర్ హైద్రాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

నేడు 2 ఆటలు: 6–0 మరియు 9–30 గం॥

తదుపరి మార్పు: మార్కండేయ - వరంగల్.

(Trupix)

నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-1[illegible] జరుగుతున్నది.

చిత్ర చరిత్రలో ఎన్నడూ తెరనలంకరించని అద్భుత చిత్రము.

Cecil B. DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

1-1-59 ఉదయం: 10-15 గం॥ ప్రత్యేక ఆట.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1–0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50, 3/-, 1/80 & న. పై. 90/-

ఆఫ్రికా దేశాలతో కామన్వెల్తు స్థాపన

తమ కృషిపై ఘానాప్రధాని నక్రుమా వివరణ

న్యూఢిల్లీ, డిసెం 29

తన దేశం బ్రిటన్, దక్షిణాఫ్రికాలతోబాటు కామన్వెల్తు సభ్య రాజ్యంగా ఉంటూ ఆఫ్రికా దేశాలన్నిటి విముక్తికీ, వర్ణవివక్షణ నిర్మూలనకూ కృషి చేయడంలో దోషమేమీ తనకు కనిపించడం లేదని ఘానాప్రధాని డా॥ నక్రుమా నేడిక్కడ విలేఖరులతో అన్నారు.

స్వతంత్రమైన దేశీయ, విదేశాంగ విధానాలుగల దేశాల సంఘమే కామన్వెల్తు అని ఆయనన్నారు. ఈ దేశాధినేతలు సమావేశమై పరస్పర శ్రద్ధా సక్తులుగల సమస్యల్ని చర్చిస్తారు. అందులో అభిప్రాయభేదాలుండవచ్చును. ఆఫ్రికాలో వలస తత్వాన్ని పూర్తిగా నిర్మూలించి ఆఫ్రికా రాజ్యాల కామన్వెల్తును స్థాపించాలనే ఆశయంతో కృషి చేయాలని ఆ క్రాలో జరిగిన ఆఫ్రికా రాజ్యాల సమావేశం నిర్ణయించుకొన్నదని ఆయనన్నారు.

అట్టి ఆఫ్రికా కామన్వెల్తులో ఉత్తర ఆఫ్రికాలోని అరబ్ దేశాల్ని చేర్చుకోవడానికి ఎట్టి అభ్యంతరమూ ఉండరాదన్నారు.

అక్రాసమావేశంలో వివాదాలేవీ తలెత్త లేదనీ, ఒకరి నొకరు అర్థంచేసుకొన్నారనీ ఆయనన్నారు.

సెహూర్తితో చర్చలు

ప్రధానిసెహూర్తితో తాను అనేక అంశాలపై చర్చలు జరిపాననీ, సమస్యల్ని పరిష్కరించడంలో ఆయన అనుభవంనుండి చాల విషయాల్ని గ్రహించడానికి తాను ప్రయత్నిస్తున్నాననీ డా॥ నక్రుమా అన్నారు.

ఘానాకు ఇండియా ఆర్థిక సహాయం చేసేప్రశ్న చర్చకు వచ్చిందా అని అడగగా యింకా ఆ విషయం చర్చకు రాలేదనీ, ఇండియా ఇంజనీర్లు, డాక్టర్లు, పరిపాలనా నిపుణులు మున్నగువారినిచ్చి యిప్పటికే సహాయం చేస్తున్నదనీ ఆయనన్నారు. భారతదేశంలో లఘుపరిశ్రమల అభివృద్ధిపట్ల తన సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇండియాలో స్కూటర్లను ఎక్కువగా ఉపయోగించడాన్ని ప్రస్తావించి ఘానాలోకూడా అవి చాల ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

విదేశాంగ విధానం

మొన్ననే స్వాతంత్ర్యాన్ని పొందిన ఘానా యితర దేశాల సమస్యలలో చిక్కుకొనదన్నారు- అందరితో స్నేహంగా ఉండటం తమకు లాభదాయక మన్నారు- అయితే మూల సమస్యలపై అభిప్రాయాన్ని ప్రకటిస్తుంది.

ఘానాలో యిబ్బందులు

తన హత్యకు జరిగిన ప్రయత్నం తదితర యిబ్బందులకు కారణం అంతర్గత మోవిదేశ ప్రోత్సాహంవలన జరిగినదో కొద్ది మాసాలలో తెలియగలదనే ఆశాభావాన్ని డా॥ నక్రుమా వెలిబుచ్చారు.

మత ప్రాతిపదికపై ఎవరూ రాజకీయ పార్టీని స్థాపించరాదనే నియమం ఉన్నందున ఘానాలో మత సమస్య అంటూ ఏమీలేదని ఆయనన్నారు.

గుమాస్తాల సంబంధాలు

(రెండవ పేజీ తరువాయి)

స్తాను అదరించక పోవటం, యజమాని మూర్ఖత్వాన్నే బుజువు చేస్తుంది.

దేశం అభివృద్ధి చెందాలంటే అది వర్తకులపైననే ఆధారపడివుంది. దేశములో ధరలువివరీతంగా పెరిగినప్పుడు టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టవలసి వస్తుంది.

వేతనాలకు సరిపడ్డ ధరలుండాలి అలా లేనప్పుడు ప్రభుత్వం వాటి కనుగుణమైన చర్యల్ని తీసుకోవలసి వస్తుంది- వీటి పర్యవసానంగానే కంట్రోళ్ళు వస్తవి- ప్రభుత్వంచేసే శాసనాలను అందరూఅమలుపర్చాలి వర్తకులు సత్ప్రవర్తనకల వారుగా నిజాయితీపరులుగా మెలగాలి–

సమర్థుడైన నెహూర్తిగారి నాయకత్వం మనకుంది కాబట్టే అనతికాలంలోనే మనదేశం అగ్ర రాజ్యాలలో ప్రసిద్ధికెక్కింది- ఈ స్థితిలో వర్తకులు ప్రభుత్వం తమపై విధించిన టాక్సులను చెల్లించేరూరకు దొంగ లెక్కలను తయారుచేయటమనే ఆచారాన్ని మానుకోవాలి- ఇది అందరు వర్తకులు చేస్తున్న పనికాదు కొందరే ఈ విధానానికి పాల్పడుతున్నారు వారు తను బాధ్యతలను తెల్సుకొని దేశాభివృద్ధికి పూనుకోవాలి-

గుమస్తాలతో

గుమస్తాలకు తెలియకుండా వర్తకులు ఏ పనిచేయరు గుమస్తాలు ధర్మపరాయణులుగా వుండి వక్రమార్గంలో సంచరించనున్న యజమానిని మేల్కొల్పి దేశాభివృద్ధికి మార్గ దర్శకులు కావాలి- గుమస్తాలు యజమానులు చేయించే పాప కార్యాలను చేస్తూ, చూస్తూ గోళ్ళ గిల్లుకుంటూ కూర్చుంటే ఆ పాపం గుమస్తాలకు కూడా చుట్టుకుంటుంది– లైసెన్సులు రావటం బాధ్యతలను గుర్తించకుండా ప్రవర్తించినందువల్లనే, గుమస్తాలు, యజమానులు సఖ్యంతో మెలగి దేశ కల్యాణానికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తిచేశారు-

శ్రీ బి- మహేంద్రశాస్త్రి హైద్రాబాదు గుమస్తాల సంఘ అధ్యక్షులు గారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

తెలుగు మాట్లాడే ప్రజలకు [illegible] వెలసిన [illegible] కుల, గుమస్తాలపరిస్థితిఅయోమయంగా వుంది, మిగతా దేశాలలోని కార్మికులు, గుమస్తాలు అభివృద్ధి మార్గంలో వున్నారు. గుమస్తాలు తమహక్కులను సాధించుకోవటానికి ఏకోన్ముఖంగా కృషి చేయాలి- ఆంధ్ర ప్రదేశ్‌లో దుకాణాలను రాత్రి 8 గంటలకు మూయించే ఏర్పాట్లను ప్రభుత్వము అమలు జరిపి ప్రతి గుమస్తా 8 గంటలకంటె ఎక్కువపనిచేయరాదనే దాన్ని అమలుపర్చాలి- గుమస్తాలకు సార్వీసు ప్రకారం ఒకమాసం జీతం గ్రాడ్యూటి ఇవ్వాలని కోరారు.

నల్లగొండ, డిసెంబర్ 29

1959 మార్చి 5 నుండి 20 వ తేదీ వరకు యాదగిరి గుట్టవద్ద పారిశ్రామిక మరియు వ్యావసాయిక ప్రదర్శనం జరుగుతుంది. నల్లగొండ జిల్లా కలెక్టర్ శ్రీపాద కుమార్ ఎగ్జిబిషన్ కమిటీ సమావేశంలో ఈ అంశాన్ని వెల్లడి చేశారు.

పర్కింగు జర్నలిస్టులు

[1 వ పేజీ తరువాయి[

[11 ఏళ్ళు]; [3]175-15-325-25-500 [17 ఏళ్ళు]; [4] 100-5-150-7 1/2-180-10-200-25-250 [18 ఏళ్ళు].

డి తరగతి: [1] 350-25-450-40-650 [9 ఏళ్ళు]; [2] 200-15-350-25-450 [14 ఏళ్ళు]; [3] 125-7 1/2-200-10-250 25-300 [17 ఏళ్ళు]; [4] 90-5-150-7 1/2-180--10--200 [18 ఏళ్ళు].

ఇ తరగతి: [1] 200-20-300-25-400 [9 ఏళ్ళు]; [2] 150-10-250-25-325 [13 ఏళ్ళు]; [3] 100-5-150-10-200-25-225 [16 ఏళ్ళు]; [4] 80-5-150 [14 ఏళ్లు].

ఎఫ్ తరగతి: [1] 150-7 1/2-180-10-250 [11 ఏళ్ళు]; [2] 125-5-150-7 1/2--180-10-200 [11ఏళ్ళు]; [3]80-5-150 [14 ఏళ్ళు]; [4] 70-5-125 (11 ఏళ్ళు)-

వార్తా సంస్థలకు, వార పత్రికలకు వేర్వేరు స్కేళ్ళు ప్రతిపాదింప బడినాయి-

కరువు భత్యం

పైన పేర్కొనబడిన మూడు ప్రాంతాలవారీ విభజన ప్రకారం కరువు భత్యం ప్రతిపాదనలు యిలా ఉన్నాయి:

రు- వందవరకు 65-55-40. రు. 101నుండి 200వరకు 85-75-55. రు. 201 నుండి 300 వరకు 95-80-60. రు. 301 నుండి 500వరకు 110-95-70. రు. 501 నుండి750 వరకు 130-110-85, రు. 751 నుండి పైన150–130-100.

పార్టుటైం విలేఖరులకు

ఈ దిగువ రేట్లప్రకారం పార్టుటైం విలేఖరులకు ఆయా ప్రాంతాల వారీ విభజన ప్రకారం ఇవ్వాలని ప్రతిపాదింప బడింది,

ఎ తరగతి పత్రికలు 100- 75-25, బి. 75-50-20. సి. 50-40-15, డి. 40-30-15, ఇ. 25-20-10. ఎఫ్ · 25-15-10.

వేలం ప్రాతిపదికపై ప్రతిఫలం ఇచ్చేట్లయితే ఇరుపక్షాలవారూ ఆ విషయం తేల్చుకోవచ్చు. రవాణా, వినోద, ప్రయాణ అలవెన్సులు మున్నగువాటి విషయంకూడా ఏమీ సిఫారసు చేయబడలేదు. వీటిని ఉభయ పక్షాలూ సంప్రదించి నిర్ణయించుకోవచ్చు.

[illegible]లు పరచడానికి నిబంధనలు [illegible] కొత్త స్కేళ్ళను అమలు పరచడం [illegible] ఉద్యోగి సర్వీసును లెక్కలోకి [illegible]సుకోవాలి. ఏ పరిస్థితిలోను ప్రస్తుతం ఉద్యోగి తెచ్చుకుంటున్న మొత్తాన్ని తగ్గించరాదు.

అప్రెంటిస్ షిప్ గడువు ఏడాదికి మించరాదు, అలాగే ఏ వర్కింగు జర్నలిస్టుగాని ప్రొబేషనర్‌గా నియమించ బడవచ్చుగాని ఆ గడువుకూడా ఏడాదికి మించరాదు.

ఈ కొత్త పేస్కేళ్లు ఎ,బి తరగతి పత్రికల్లో 1957 మే 10 నుండి; సి తరగతి పత్రికల్లో 1958 జనవరి 1 నుండి; డి,ఇ,ఎఫ్ తరగతి పత్రికలు, వారపత్రికలు, రెండు మూడు తరగతులవార్తా సంస్థల్లో కేంద్రప్రభుత్వం ఉత్తర్వుచేసిన నాటినుండి అమలు జరపాలి.

వెనుకటి తేదీనుండి పేస్కేళ్లు అమలు జరుపాల్సివస్తే చెల్లించవలసిన బకాయలు ఉత్తర్వు జారీ ఐన తర్వాత 6 నెలలు దాటకుండా మొదటి కిస్తీతో నాలుగు సమాన కిస్తీలుగా (6 నెలల కొకసారి) చెల్లించాలి.

బొంబాయిలో కిరసనాయిలు కంట్రోలు

బొంబాయి, డిసెం 29

ప్రతి కుటుంబానికీ కొద్దిపాటి కిరసనాయిలు సరఫరా అవడానికిగాను, కుటుంబ తిండిగింజల కార్డు ఉన్న వారందరికీ వారానికి యింత అని కిరసనాయిలు కోటాను నిర్ణయించాలనే ప్రతిపాదనను బొంబాయి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని బొంబాయి సరఫరా మంత్రి శ్రీ ఎస్– జి– కాజి నిన్న యిక్కడ సెక్రటేరియట్‌లో జరిగిన మూడు కంపెనీల ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

.....

మెదక్ జిల్లా మండలి కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జనవరి 13. 14 తేదీలలో మెదక్‌లో జరుగుతుంది. శ్రీ పి. వి. రాజేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

నేడు, రేపు

పగలు 2-30 గం॥ మ్యాటినీ

పెళ్లిచేసి చూడు

తా॥ యన్. టి. రామారావు, రంగారావు, వరలక్ష్మి, సావిత్రి, బాలకృష్ణ.

ప్రభాత్ - హైద్రాబాద్.

సోషలిస్టువర్గాల ఐక్యతకు కృషి

శ్రీ ఎల్. నారాయణ సమర్థన

హైద్రాబాద్, డిసెం 29

ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎల్. నారాయణ ఒకప్రకటనలో రామమనోహరలోహియా విధ్వంసకర విధానాలకు [illegible] నారు.

పోయి యితర వర్గాలతో సోషలిస్టు ఐక్యతకు కృషిచేశామనీ, యీ దృష్టితోనే శ్రీ పి. వి. జి రాజు, శ్రీ ఎ- చక్రధర్ ఆత్మకూరు ఉప ఎన్నికలలో శ్రీ కొండయ్యను బలపర్చడానికి పార్టీ ఆమోదించినదనీ పేర్కొన్నారు.

శ్రీ రత్నసభాపతి, మరో జాతీయ కమిటీసభ్యుడు చేసిన విమర్శను ఖండిస్తూ లోహియాయే సోషలిస్టు వర్గాలలో చీలికకు కారణమని పేర్కొన్నారు.

1959 జనవరి 1 న గొప్ప విడుదల

నియోలైట్ ఫిలింస్ వారి

* సన్ ఆఫ్ సింద్‌బాద్ *

తారాగణం: ప్రేంనాథ్, జబీన్, నిషి, తివారీ, సుందర్, కక్కు, భగవాన్, పూర్ణిమ.

దర్శకత్వం: నానాభాయ్‌భట్. — సంగీతం: చిత్ర గుప్త.

ఒకే పర్యాయం:

కృష్ణా హైద్రాబాద్. — పిక్చర్‌హౌస్ మల్లేపల్లి.

రోజూ నాలాటలు: ఉ॥ 12–30. మ॥ 3-30. సా॥ 6-30 రాత్రి 9–30 గం॥

(Trupix)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ

టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనికై రిజిస్టరైన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్ద నుండియు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్ద నుండియు సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు.	కంట్రాక్టు మొత్తం సుమారుగా.	అగ్రిమెంటు ఫారం.	బయానా ధనం	పనిచేయవలసిన కాలపరిమితి.	అమ్మకం పన్నుతో సహా టెండరు పత్రము వెల
1.	హైదరాబాద్ గోషామహాల్ పోలీస్ స్టేడియం వద్ద మండపభవనం నిర్మించుట:	రు. 1,05,000	పూర్తి కంట్రాక్టు	రు. 2,630	8 నెలలు.	రు. 10=86

1. 21-1-1959 తేదీ సా॥ 3–30 గంటలవరకు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు దిగువ సంతకంచేసిన అధికారిచే తెరువబడును,
2. రేట్లు షెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతోసహా టెండరుపత్రములు ఆఫీసు పనిచేయు రోజులలో పనిచేయు వేళలలో 6–1–1959 నుండి 15-1-1959 వరకు యీ రెండురోజులు కూడా విక్రయించబడును.
3. అగ్రిమెంటుబాండు సంతకంచేసిన తేదీయే మార్కవుట్ తేదీగా పరిగణించి, ఆనాటినుండి 8 నెలలోగా పనియావత్తు పూర్తికావలెను.
4. ఆదాయంపన్ను, అమ్మకంపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లుచూపగలవారు మాత్రమే యీ పనికి టెండరు పంపనర్హులు.
5. ఈపని ఎం. డి. ఎస్. ఎస్. అనుసరించి జరుగవలెను.

సం. కె. రామస్వామి,

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి,

హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

Edited PrintedandPublished by N. NarothamReddy M.A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P.

పసందైన 16 వ సంయుక్తవారము.

సంగీతా వారి

ఇంటి గుట్టు

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు, పుష్పవల్లి, సూర్యకాంతం,

రహత్ మహల్ & రిగల్

ముషీరాబాద్. — హైద్రాబాద్.

8 వ వారం: మార్కండేయ – వరంగల్.

2 వ వారము: సుందర్ - ఖమ్మం.

నాగేశ్వర్-కొత్తగూడెం. 8 వ వారము; రాధాకృష్ణ-మహబూబ్‌నగర్

(Trupix) ఛాయా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

నటరాజ ప్రొడక్షన్సు

మిస్టర్ కార్టూన్ (ఎం.ఏ.)

ప్యాలెస్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

కమల్ — అజంతా

హైద్రాబాదు. — సికింద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-30, 9-30

(Trupix) సెలక్టు పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు.

చిట్ టెండరు నోటీసు

తేది 20-1-1959 సాయంత్రం 4 గంటలు వర్కు ధవళేశ్వరం సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి ఆఫీసులో అఖండ గోదావరి ఎడమ గట్టు ఎత్తుచేయుటకు ఈ దిగువ రీచిలలో టెండర్లు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్లు తేది 6-1-59 ది నుంచి అందచేయబడును.

టెండరు ఫారము – కెటు

ధరావత్తు సొమ్ముకి అదను రెమిటెన్సులో చలానా ద్వారా గోదావరి హెడ్ వర్క్సు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పరమునకు కట్టవలెను.

ధరావత్తు పైకం టెండరు ఫారము ఖరీదులు ప్రతిపనికి ఎదురుగా చూపడమైనది. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు కానేరదు.

అఖండ గోదావరి ఎడమ గట్టు

రీచి	మైలు నుండి	మైలుకు	ధరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు	కో ఆపరేటివ్ సొసయిటీలకు ధరావత్తు సొమ్ము
1	6/0	8/0	3125	2.04	1250
2	8/0	9/4	4000	,,	1600
3	9/4	11/4	3625	,,	1450
4	11/4	14/0	2505	,,	1020
5	14/0	17/0	3250	,,	1300
6	17/0	18/4	4000	,,	1600
7	18/4	20/0	3125	,,	[illegible]
8	20/0	22/0	[illegible]	,,	1250
9	22/0	24/4	3000	,,	1200
10	24/4	26/1	1500	,,	600

సూపరింటెండింగ్ ఇంజనీరు

ధవళేశ్వరం సర్కిలు.

1-1-1959 గురువారము నుండి ప్రారంభం

అడుగడుగునా అనుమానాస్పదములతో నిండిన అపరాధ పరిశోధక చిత్రము.

గోల్డెన్‌మూవీస్ సమర్పించు

" టాక్సి 555 "

తా॥ ప్రదీప్‌కుమార్, షకీల, మహీపాల్, లలితాపవన్, అజ్రా (మదర్ ఇండియా ఖ్యాతి) సుందర్, మారుతి

దర్శకుడు: లేఖ్‌రాజ్ ఖాక్రీ, సంగీతం: సర్దార్ మాలిక్.

అశోక్ హైద్రాబాద్. — త్వరలో మనోహర్ సికింద్రాబాద్.

విజయ విడుదల.

(Trupix)

2-1-59 శుక్రవారము నుండి విడుదల.

కష్టజీవులకు భవిష్యత్ జీవితము సుఖప్రదముగా నుండునని నిరూపించు ఉత్తమ చిత్రము.



పారిజాత పిక్చర్స్

* ఫిర్ సుభహ్ హోగి *

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచట్నీస్, జగ్‌దీప్‌సేఠి, కమల్ కపూర్, నానాపాల్‌సికర్.

నిర్మాత & దర్శకుడు: రమేష్‌సైగల్. సంగీతం: ఖయ్యామ్.

ఒకే పర్యాయము:

రాయల్ హైద్రాబాద్. — లిబర్టి హైద్రాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.